


# న్యూస్-9®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 118 | వెల : 4 | ఆదివారం 13 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## వనజీవి రామయ్య ఇకలేరు



**ఖమ్మం:** పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. వనజీవి రామయ్య గుండెపోటుతో మృతిచెందారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. దరిపల్లి రామయ్య తన జీవితంలో కోటి మొక్కలు నాటి వనజీవి రామయ్యగా పేరు తెచ్చుకున్నాడు. మొక్కలు నాటడమే జీవిత లక్ష్యంగా ముందుగా సాగాడు. వివరాలు 2లో

- ☛హనుమత్ జయంతి సందర్భంగా ర్యాలీ
- ☛గౌలిగూడ నుంచి తాడ్బంద్ వరకు యాత్ర
- ☛ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్
- ☛తాడ్బంద్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా



# హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర

**హైదరాబాద్,ఏప్రిల్12:** గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహ భరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరిం చుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ వివరాలు 2లో

## అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

- 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించకోలేదు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి



**విజయవాడ,ఏప్రిల్12 :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశా నికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం వివరాలు 2లో



## సిఎంగా రేవంత్ రెడ్డే ఉంటారు: శ్రీధర్ బాబు

**హైదరాబాద్:** తెలంగాణ సచివాలయంలో కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ సమీక్ష నిర్వహించారని వస్తున్న వార్తలను మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. సచివాలయంలో మీనాక్షీ నటరాజన్ సమీక్ష నిర్వహించలేదని.. తమని కలిసేందుకే ఆమె సెక్రటేరియట్‌కు వచ్చారని శ్రీధర్‌బాబు అన్నారు. సచివాలయానికి ఎవరైనా రావొచ్చని.. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా సచివాలయానికి వస్తారని తెలిపారు. ఇక ముఖ్యమంత్రి మార్పు చేస్తారని వస్తున్న వార్తలపై కూడా ఆయన స్పందించారు. తెలంగాణకు రేవంత్ రెడ్డే సిఎంగా ఉంటారు.. ఉండితీరుతారని.. అభివృద్ధి, సంక్షేమం చేస్తూ.. రేవంత్ అవినీతిరహిత పాలన చేస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమర్థులే అని.. పదవుల కేటాయింపుపై అధిష్టానానిదే అంతిమ నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు.

## వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

- సిద్ధిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం
- పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు
- రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్



**సిద్ధిపేట,ఏప్రిల్12:** రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్ది పేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ వివరాలు 2లో

## నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తుకు సిద్ధం

– నోటీసులు ఇచ్చిన ఇడి




**న్యూఢిల్లీ,ఏప్రిల్12 :** నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' ప్రకటించింది. వివరాలు 2లో

## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం

- బంగారం ధరలకు భారీగా రెక్కలు
- ఐదుశాతానికి పడిపోయిన బంగారం కొనుగోళ్లు



**న్యూఢిల్లీ,ఏప్రిల్12 :** అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగు తున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతన మయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96, 600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగా రం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. వివరాలు 2లో

## గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

- బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డికి పరువు నష్టం నోటీసులు






**హైదరాబాద్,ఏప్రిల్12 :** బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీ-జీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పకపోతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీ-జీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది. గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వనజీవి రామయ్య ఇకలేరు

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. ఆయన సేవలకు గాను 2017లో కేంద్ర ప్రభుత్వం రామయ్యను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో జన్మించారు.గత యాభై సంవత్సరాలుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు నిర్వరామంగా కృషి చేశాడు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లడంతో పాటు చెట్లను సంరక్షించేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు మన రామయ్య. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతిలో వనజీవి రామయ్య గురించి పాఠ్యాంశంలో చేర్చింది. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య ఎప్పుడు చెబుతుండేవారు. రామయ్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తుకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

గతంలోనే ఈ కేసులో సోనియా తదితరులను ఇడి విచారించిం ది. ఇప్పుడు ఆస్తుల జప్తుకు సిద్ధం అయ్యింది. దిల్లీ, ముంబయి, లక్నోల్లోని ఆస్తులపై ఈమేరకు నోటీసులను అతికించినట్లు ఇడి ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణ కర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో 'యంగ్ ఇండియన్'లో ఆర్థిక అవకతవకలు జరిగా యన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ- షేర్ల రూపంలో ఉన్న 'యంగ్ ఇండియన్'కు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది. ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్‌మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసింది.

## గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గ్రూప్ -1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థు లు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా ట్యాప్ ర్యాంక్‌లో నిలిచారో టీ-జీపీఎస్సీ చెప్పాలన్నారు. టీ-జీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు.18, 19వ కేంద్రాల్లో అవకతవలకు జరిగాయనే అనుమానం ఉందన్నారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లను దిద్దేందుకు 40 రోజుల సమయం తీసుకుంటే.. ఇప్పుడు 20 వేల పేపర్లను అతి తక్కువ సమయంలో ఎలా దిద్దారని ప్రశ్నించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణే తప్పుల తడక అంటూ రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై టీ-జీపీఎస్సీ సీరియస్ అయ్యింది. తప్పుడు ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిందే అంటూ రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీ-సులు జారీ చేసింది.

## కాళేశ్వరం అడవుల్లో మంటలు

- **వంటలు చేసుకోవడంతోనే వ్యాప్తి**
- **వేలాది మొక్కలు మంటలకు ఆహుతి**

**కరీంనగర్,ఏప్రిల్12:** కాళేశ్వరం ప్రాంతంలో కార్చిచ్చు మంటలు అదుపుతప్పి అడవిని కబళిస్తున్న ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మండలంలోని అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నీలగిరి చెట్ల ప్లాంటేషన్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ అగ్ని ప్రమాదంలో వేలాది మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయి. దవానలం వ్యాప్తి కారణంగా దట్టమైన పొగ ప్రాంతమంతా కమ్మేసింది. మంటలు వ్యాపించడంతో స్థానిక గ్రామాల ప్రజలు భయంతో ఇళ్లను విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. పలువురు స్థానికులు బకెట్లతో నీళ్లు చల్లి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే మంటలు తీవ్రంగా వ్యాపించడంతో వాటిని అదుపు చేయడం కష్టతరంగా మారింది. అగ్ని ప్రమాదానికి కారణంగా పర్యావరణానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతోందని వనవిభాగ అధికారులు పేర్కొంటున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కాళేశ్వర ఆలయానికి వచ్చిన కొంతమంది భక్తులు వంటలకోసం మంటలు వేసి, అవి పూర్తిగా ఆర్పకుండా

# హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలి గూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే... గత మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మరింది.

# వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

(మొదటి పేజీ తరువాయి)

కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు- మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు- పంటపెట్టు-బడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు-, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు-.. మొత్తం రూ.14 వేల కోట్లు- ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి రూ.6 వేలు ఉంటే కేసీఆర్ రూ.10వేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. వాటికి ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు- అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు- గుర్తించాం. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటు-ంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి. కేసీఆర్ ప్రభుత్వంలో అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటు-లో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు- రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

- **మంత్రిమండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి**
- **సుప్రీం తీర్పుతో 10బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల**



**న్యూఢిల్లీ,ఏప్రిల్12:**రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెస్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యాంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి

# అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు-పొడిచింది. మోడీ దేశ అభువృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

# అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగా యి. బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండడంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని వ్యాపారులు చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుం టున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు- చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుం టున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా -చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీ-వల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటు-న్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టు-బడుల్లో ఒక-టైన గోల్డ్ ఈటీ-ఎఫ్ ద్వారా పెట్టు-బడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.

# విజయశాంతి దంపతులకు బెదిరింపులు

- **చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు**



**హైదరాబాద్,ఏప్రిల్12:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటె-ట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మీ ఇద్దరినీ చంపేస్తా - రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్

# హన్మకొండ ఇండోర్ స్టేడియం 68 లక్షలతో రిపేర్లు పనులు చేయుటకు శంకుస్థాపన చేసిన నాయిని రాజేందర్‌రెడ్డి,

## కడియం కావ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెడ్డి, టిబిఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.





**హన్మకొండ** మన ఇండోర్ స్టేడియం పనర్‌రుద్దన రిపేరు పనులు చేయాలని మన కోరిక మేరకు ప్రభుత్వం నుండి 68 లక్షలు మంజూర్ చేయించిన మన స్థానిక శాసన సభ్యులు నా ఆత్మీయుడు నాయిని రాజేందర్‌రెడ్డిగారు కడియం కావ్య గారు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యరెడ్డి మరియు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారలు కలసి ఈ రోజు 12-3-2025 ఉదయము 11 గంటలకు పనులు మొదలు పెట్టుటకు శంకుస్థాపన మన ఇండోర్ స్టేడియం లో ప్రారంభం చేయడం జరిగిందిలి. ఈ పనుల చేయడం కోసం ప్రభుత్వం టెండర్లు పిలవడము జరిగింది. వాటిని ఇటీవలనే ఓపెన్ చేయడం జరిగింది. టెక్నికల్ బిడ్ ద్వారా కాంట్రాక్టర్‌ను కూడ ప్రభుత్వ నియమ నిబందనల అనుగునంగ నిర్ణయించారు.లికమర్షియల్ బిడ్ కూడ ఓపెన్ చేసిన తర్వాత కాంట్రాక్టర్ ను నిర్ణయించడము జరిగింది.ఈనెల చివరి వారం లేదా వచ్చే నెల మొదటి తేది నుండి మన ఇండోర్ స్టేడియం లో అభివృద్ధి రిపేరు పనులు చేయుటకు ఈనాడు కొబ్బరికాయ కొట్టి శిలాపలాకాన్ని ప్రారంభం చేసారులి. మొత్తం పనులు పూర్తి కావడానికి సుమారు రెండు లదా మూడు నెలల సమయం పడుతుంది కావున మన ఇండోర్ స్టేడియం జేయన్‌యస్ షటిల్ క్రీడారులు మీ దగ్గరి ప్రాంత క్రీడా మైదానమును చూసు కొనగలరు ఎవరు కూడ ప్రాక్టీసు లేకుండ ఉండకండి. లిఈ బ్యాడ్‌మెంటన్ షటిల్ ఆడే వారి జీవిత కాలం 6.6 సంవత్సరాలు అదనంగా మీ ఆయుష్ పెరుగును. ఇది సైంట్‌ఫిక్ నిర్ధారణ లో తేలిందిలి. లిఇండోర్ స్టేడియం లోపట మరియు బయట పునర్నిర్మాణం అభివృద్ధి పనులను చేయుటకు ప్రత్యేక శ్రద్ద తీసుకొన్న అభివృద్ధి ప్రధాత నా ఆత్మీయ స్నేహితులు స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు వరంగల్ యంపి కడియం కావ్య గార్కి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలయజేస్తున్నానులి. నేను మన హన్మకొండ ఇండోర్ స్టేడియం కు స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి గారిని కలసి ఒక సారి ఇండోర్ స్టేడియం కు వచ్చి క్రీడారులు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూడాలని వారిని కోరగా వెంటనే వచ్చి ఇండోర్ స్టేడియం కలయతిరిగి మన సాదక బాదలను మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించగా నాయిని రాజేందర్‌రెడ్డి గారు అర్థం చేసుకుని త్వరితగతిన మనం అడిగిన ప్రతి సమస్య పనిని చేయుటకు అనేక మార్లు జిల్ల కలెక్టర్ గారితో కలసి ప్రభుత్వం నుండి 68 లక్షలు మంజూరు చేయించడము ఈరోజు పనులు మొదలు పెట్టుటకు శంకుస్థాపన చేయడం నాకు చాల సంతోషంగా,ఆనందంగా ఉంది. ఇది మనందరి టిబిఏ సభ్యుల ఘన విజయముగా భావించాలి. మీ అందరి సహాయ సహకారాలను అందిస్తూ నాకు అండగా అనునిత్యం ఉండడము వలన మన శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి గారి ద్వారా ఈ పనులను చేయడం సాద్యం కాగలిగింది ఈ పనులు మొత్తం పూర్తి కాగానే మరల పున: ప్రారంభోత్సవ కార్యక్రమం అయిన తర్వాత నూతనంగా తయారైన హన్మకొండ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి బ్యాడ్‌మెంటన్ షటిల్ క్రీడా పోటీలను అందరి సహకారంతో ఘనంగా నిర్వహించడము జరుగును ఏ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిబిఏ అధ్యక్షులు జేయన్‌యస్ హన్మకొండ .?? లిహన్మకొండ ఇండోర్ స్టేడియం 68 లక్షలతో రిపేర్లు పనులు చేయుటకు శంకుస్థాపన చేసిన %వీశ్రీఖ% నాయిని రాజేందర్‌రెడ్డి, %వీజూ% కడియం కావ్య,జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రెడ్డి, టిబిఏ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.లిమన ఇండోర్ స్టేడియం పనర్‌రుద్దన రిపేరు పనులు చేయాలని మన కోరిక మేరకు ప్రభుత్వం నుండి 68 లక్షలు మంజూర్ చేయించిన మన స్థానిక శాసన సభ్యులు నా ఆత్మీయుడు నాయిని రాజేందర్‌రెడ్డి గారు %వీజూ% కడియం కావ్య గారు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యరెడ్డి మరియు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారలు కలసి ఈ రోజు 12-3-2025 ఉదయము 11 గంటలకు పనులు మొదలు పెట్టుటకు శంకుస్థాపన మన ఇండోర్ స్టేడియం లో ప్రారంభం చేయడం జరిగిందిలి. ఈ పనుల చేయడం కోసం ప్రభుత్వం టెండర్లు పిలవడము జరిగింది. వాటిని ఇటీవలనే ఓపెన్ చేయడం జరిగింది. టెక్నికల్ బిడ్ ద్వారా కాంట్రాక్టర్‌ను కూడ ప్రభుత్వ నియమ నిబందనల అనుగునంగ నిర్ణయించారు.లికమర్షియల్ బిడ్ కూడ ఓపెన్ చేసిన తర్వాత కాంట్రాక్టర్ ను నిర్ణయించడము జరిగింది ఈనెల చివరి వారం లేదా వచ్చే నెల మొదటి తేది నుండి మన ఇండోర్ స్టేడియం లో అభివృద్ధి రిపేరు పనులు చేయుటకు ఈనాడు కొబ్బరికాయ కొట్టి శిలాపలాకాన్ని ప్రారంభం చేసారులి. మొత్తం పనులు పూర్తి కావడానికి సుమారు రెండు లేదా మూడు నెలల సమయం పడుతుంది.కావున మన ఇండోర్ స్టేడియం జేయన్‌యస్ షటిల్ క్రీడారులు మీ దగ్గరి ప్రాంత క్రీడా మైదానమును చూసు కొనగలరు ఎవరు కూడ ప్రాక్టీసు లేకుండ ఉండకండి. లిఈ బ్యాడ్‌మెంటన్ షటిల్ ఆడే వారి జీవిత కాలం 6.6 సంవత్సరాలు అదనంగా మీ ఆయుష్ పెరుగును.ఇది సైంట్‌ఫిక్ నిర్ధారణ లో తేలిందిలి. లిఇండోర్ స్టేడియం లోపట మరియు బయట పునర్నిర్మాణం అభివృద్ధి పనులను చేయుటకు ప్రత్యేక శ్రద్ద తీసుకొన్న అభివద్ధి ప్రధాత నా ఆత్మీయ స్నేహితులు స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు వరంగల్ యంపి కడియం కావ్య గార్కి
జిల్లా కలెక్టర్ ప్రావీణ్యరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలయజేస్తున్నానులి. నేను మన హన్మకొండ ఇండోర్ స్టేడియం కు స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి గారిని కలసి ఒక సారి ఇండోర్ స్టేడియం కు వచ్చి క్రీడారులు ఎదుర్కుంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూడాలని వారిని కోరగా వెంటనే వచ్చి ఇండోర్ స్టేడియం కలయతిరిగి మన సాదక బాదలను మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించగా నాయిని రాజేందర్‌రెడ్డి గారు అర్థం చేసుకుని త్వరితగతిన మనం అడిగిన ప్రతి సమస్య పనిని చేయుటకు అనేక మార్లు జిల్ల కలెక్టర్ గారితో కలసి ప్రభుత్వం నుండి 68 లక్షలు మంజూరు చేయించడము ఈరోజు పనులు మొదలు పెట్టుటకు శంకుస్థాపన చేయడం నాకు చాల సంతోషంగా,ఆనందంగా ఉంది. ఇది మనందరి టిబిఏ సభ్యుల ఘన విజయముగా భావించాలి. మీ అందరి సహాయ సహకారాలను అందిస్తూ నాకు అండగా అనునిత్యం ఉండడము వలన మన శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి గారి ద్వారా ఈ పనులను చేయడం సాద్యం కాగలిగింది. ఈ పనులు మొత్తం పూర్తి కాగానే మరల పున: ప్రారంభోత్సవ కార్యక్రమం అయిన తర్వాత నూతనంగా తయారైన హన్మకొండ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి బ్యాడ్‌మెంటన్ షటిల్ క్రీడా పోటీలను అందరి సహకారంతో ఘనంగా నిర్వహించడము జరుగును.ఏ బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిబిఏ అధ్యక్షులు జేయన్‌యస్ హన్మకొండ

## గోవిందరావుపేట్ మండలం ములుగు జిల్లా





### పంట నష్టపరిహారం చెల్లిస్తాం.

**గోవిందరావుపేట మండలం** ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం... మంత్రి సీతక్క ములుగు: వడగళ్ల వాన అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు, వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని, ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు. వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ, కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రి తో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆర్డిఓ వెంకటేష్, మండల అధికారులు,మాజీప్రజాప్రతినిధులుపాల్గొన్నారు.

# వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు గారి పర్యటన



**వర్ధన్నపేట** ఉదయం 09:00 గం.లకు 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం వారి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటా రు.ఉదయం 10:00 గం.లకు 56వ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించే జైబాపు, జై భీమ్, జై సంవిధాన కార్యక్రమంలో పాల్గొంటారు కావున పై కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసి ందిగా కోరుతున్నాము..

# బీఆర్ఎస్ పై ప్రజలకు పూర్తి నమ్మకం పోయింది

**బీఆర్ఎస్ రజతోత్సవ సభను అడ్డుకోవాల్సిన అవసరం మాకు లేదు. సభకు జనం వచ్చే పరిస్థితి లేక ఆ నిందను కాంగ్రెస్ పార్టీపై వేయాలని చూస్తున్నారు.బీఆర్ఎస్ కమిషన్ ల కోసం టీం వర్క్ చేస్తే, కాంగ్రెస్ అభివృద్ధి కోసం టీం వర్క్ చేస్తుంది..ఇంకా ప్రజలను మోసం చేయాలని చూడడం వారి మూర?త్వమే అవుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకు వెళ్తుంది ఎంపీ డా.కడియం కావ్య**





**హనుమకొండ జిల్లా** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యగారు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ...బీఆర్ఎస్ పై ప్రజలకు పూర్తి నమ్మకం పోయిందని రజతోత్సవ సభను అడ్డుకోవాల్సిన అవసరం తమకు లేదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. సభకు జనం వచ్చే పరిస్థితి లేకనే ఆ నిందను కాంగ్రెస్ పార్టీపై వేయాలని బీఆర్ ఎస్ నాయకులు చూస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ రాజతోత్సవాలు ఎందుకు చేస్తున్నారో ప్రజలు కు చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. బీ ఆర్ ఎస్ అబద్ధాలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. బీఆర్ఎస్ కమిషన్ ల కోసం టీం వర్క్ చేస్తే, కాంగ్రెస్ అభివృద్ధి కోసం టీం వర్క్ చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభావం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ఇంకా ప్రజలను మోసం చేయాలని చూడడం వారి మూర?త్వమే అవుతుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ ను రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నారని స్పష్టం చేసారు. జిల్లా అభివృద్ధికి 6వేల కోట్లు మంజూరు ఇచ్చారని తెలియజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకు వెళు _ందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అందులో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్లను, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికి దక్కుతుందన్నారు. వరంగల్ ను మెడికల్, ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ హబ్ తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. వరంగల్ లో గత రెండు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. వరంగల్ దశాబ్దాల కలను సాకారం చేస్తూ కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్పోర్ట్, టెక్స్టైల్ పార్క్, ఓఆర్ఆర్, కూడా మాస్టర్ ప్లాన్ వంటి అనేక కార్యక్రమాలను దశలవారీగా పూర్తి చేస్తూ వస్తున్నామని తెలియజేసారు. బీఆర్ఎస్ పాలనలో అక్రమంగా సంపాదించిన ఆస్తులను ఇప్పుడు సోషల్ మీడియా మీద ఖర్చుపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై విష ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని వాటిని రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ లోని ఇన్ డోర్ అవుట్ డోర్ క్రీడా అభివృద్ధి పనులకు పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు.







**హన్మకొండ** ముందుగా బాలసముద్రంలోని 41 లక్షలతో స్విమ్మింగ్ పూల్ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు.68 లక్షలతో స్టేడియం ప్రత్యేక మరమ్మతులు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు.34 లక్షలతో జిమ్నాస్టిక్ హాల్ ప్రత్యేక మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు 90 లక్షలతో వార్మ్ అప్ మరియు లాం గ్ జంప్ ట్రాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.నూతనంగా నిర్మిస్తున్న రెస్లింగ్, కబడ్డీ హాల్స్ పనులను స్వయంగా పరిశీలించారు అనంతరం జె.న్ స్టేడియం అభివృద్ధి పనులకు సంబంధించి మ్యాప్ ను అధికారులతో కలసి ఎంపీ పరిశీలిం చారు.అనంతరం ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ. ...ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చేందుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంతో పాటు క్రీడల అభివృద్ధి కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, ఈ క్రమంలో స్టేడియాలను నిర్మిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. నేటియువత ఉద్యో గాలతో పాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం రేవంత్ రెడ్డి గారికి ఇచ్చిన సవాల్ ను స్వీకరిస్తూ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు మరియు వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు



**వర్ధన్నపేట పట్టణ** అనంతరం ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-.మీ బిఆర్ఎస్ పార్టీ ముందుగా ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేసి ఏప్రిల్ 27న వరంగల్ లో సభను ఏర్పాటు చేసుకోవాలన్నారు ఉద్యమంలో ఉన్నప్పుడు ఆస్తుల విలువ ఎంత 10 సంవత్సరాల పాలన తర్వాత ఆస్తుల విలువ ఎంతో ప్రజలందరూ గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ తల్లి సోనియాగాంధీ దయ వల్ల అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కుతోటి ఉద్యమాలను అడ్డుపెట్టుకొని దొడ్డి దారిన 10 సం. లు సీఎం గా కెసిఆర్ అయ్యారని విమర్శించారు. మళ్లీ మాయమాటలకు మోసపోవడానికి సిద్ధంగా తెలంగాణ ప్రజలు లేరన్నారు. పేద ప్రజలకు పథకాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు దగ్గరవుతుందని అలాంటి నాయకుడి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సబబు కాదన్నారు. మీకు మా గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారిని విమర్శించే నైతిక హక్కు కూడా లేదన్నారు. దిగజారుడు మాటలుమాట్లాడి ప్రజలను మభ్యపెడుతూ ప్రజల్లో మనగాడ కనుమరుగైతుందని బాధతో మా సీఎం గారి మీద ఏది పడితే అది పిచ్చిపిచ్చి కూతలు కూస్తున్నారు ఖబడ్దార్ మీ స్థాయికి మేము సరిపోతున్నాం మీరు ఇచ్చే సవాల్ ని మేము స్వీకరిస్తున్నాము స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ కి పార్లమెంట్ ఎలక్షన్ లో పట్టిన గతే రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అదే గతి పడుతుంది అన్నారు.....వరి వేస్తె ఊరే అని రైతులను భయపెట్టి తన ఫాం హౌస్ లో మాత్రం వరి పండించి రైతులను మోసం చేసారు.తన ఫాం హౌస్ కు నీళ్ళ కోసం మల్లన్న సాగర్ పరిధి 14 గ్రామాల రైతులపై ఉక్కు పాదం మోపి అన్యాయంగా రైతుల భూములను అడ్డికి పావుసేరు డబ్బులు ఇచ్చి అన్యాయంగా రైతుల భూములను లాక్కొని వారి జీవితాలను చిన్నాభిన్నం చేసారు...317 జి.ఓ. ను తెచ్చి ఉద్యోగుల జీవితాలతో ఆడుకున్నారు. ఉద్యోగులకు 20 వ తేది వరకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు మిగులు బడ్జెట్ తో ఇచ్చిన తెలంగాణా రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేసారు...బిసి రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి కుదించి బిసిలను మోసం చేసారు.కాంగ్రెస్ పార్టీ హక్కు పత్రాలు ఇచ్చిన పోడు భూములను హరిత హారం పేరుతో లాక్కొని గిరిజనులపై దాడులకు పాల్పడ్డారు.పదేళ్ళలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేక రైతాంగాన్ని మోసం చేసారు.కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను అసంబద్ధంగా నిర్మించి లక్ష కోట్ల ప్రజా ధనాన్ని గంగలో కలిపారు. మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి నల్లా నీళ్ళు ఇస్తానని చెప్పి వేల కోట్లు దోచుకున్నారు.ధరణి పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేసి ధరణిని అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ నాయకులు భూములను అక్రమంగా కాజేశారు.రైతు బంధు పేరుతో కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ఫంక్షన్ హాళ్లకు, ప్రైవేటు కాలేజీలకు ప్రజా సొమ్మును పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్, అధ్యక్షుడు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజిరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సాంకేతిక విప్లవం జలాంతర్గామి రైలుతో రెండు గంటల్లో ముంబై టు దుబాయ్



**ముంబై :**అరేబియా సముద్రం యొక్క విశాలమైన విస్తీర్ణం కేవలం రెండు గంటల ప్రయాణంగా కుదించుకుపోతే ఎలా ఉంటుంది.. భవిష్యత్తును ఊహించండి. ఆ ఊహే అద్భుతం.. కానీ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేసే ప్రణాళిక రూపొందుతోంది. ఈ అద్భుతమైన దృశ్యం ముంబై నుంచి దుబాయ్ లను కలిపే ఒక అత్యాధునిక జలాంతర్గామి రైలు ప్రతిపాదనతో నిజమయ్యే దిశగా సాగుతోంది. యుఏఈ యొక్క నేషనల్ అడ్వైజర్ బ్యూరో లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అంతర్జాతీయ ప్రయాణాలు , వాణిజ్యాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంది.ఈ భావన అరేబియా సముద్రం క్రింద 2,000 కిలోమీటర్ల సబ్‌సీ రైలు కారిడార్‌ను ఊహిస్తుంది. ఇది హైపర్‌లూప్ వ్యవస్థను పోలి ఉండే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. ఈ వినూత్న విధానం రెండు సందడిగా ఉండే నగరాల మధ్య ప్రయాణికులను , వస్తువులను గంటకు 600 నుండి 1,000 కిలోమీటర్ల వరకు అద్భుతమైన వేగంతో తరలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది విజయవంతమైతే ఈ జలాంతర్గామి అద్భుతం ప్రస్తుత అనేక గంటల విమాన ప్రయాణాన్ని కేవలం రెండు గంటల నీటి అడుగున ప్రయాణంగా మారుస్తుంది.ఇటువంటి ప్రాజెక్ట్ యొక్క చిక్కులు చాలా పెద్దవి. ప్రయాణికులకు, ఇది విమాన ప్రయాణానికి శీఘ్రమైన , సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. విలువైన సమయాన్ని ఆదా చేస్తుంది.ప్రత్యేకమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది. ప్రయాణీకుల రవాణాతో పాటు, ఈ ప్రాజెక్ట్ ముడి చమురు , నీటి వంటి కీలక వనరులతో సహా వస్తువుల కదలికను సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది భారతదేశం -యుఏఈల మధ్య వాణిజ్య సంబంధాలను గణనీయంగా బలపరుస్తుంది. ఈ మెరుగైన కనెక్టివిటీ రెండు దేశాల మధ్య బలమైన ఆర్థిక సంబంధాలను.. సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తుంది.అయితే, ఈ జలాంతర్గామి కలను సాకారం చేసుకునే మార్గం సవాళ్లతో నిండి ఉంది. ప్రాజెక్ట్ యొక్క భారీ స్థాయి ఇంజనీరింగ్ పరంగా అనేక అడ్డంకులను కలిగిస్తుంది. అపారమైన నీటి అడుగున ఒత్తిడిలో రైలు కారిడార్ యొక్క నిర్మాణ సమగ్రతను నిర్ధారించడం, సబ్‌సీ వాతావరణంలో అధిక-వేగ ప్రయాణానికి బలమైన భద్రతా చర్యలను అమలు చేయడం.. ఈ భవిష్యత్ రైళ్లకు శక్తినిచ్చే స్థిరమైన శక్తి వనరులను ఏర్పాటు చేయడం అన్నీ చాలా కష్టమైన పనులు. అవసరమైన ఆర్థిక పెట్టుబడి కూడా బిలియన్లలో ఉంటుందని అంచనా వేయబడింది, ఇది రెండు ప్రభుత్వాల నుండి గణనీయమైన నిబద్ధత .. సహకారాన్ని కోరుతుంది.

ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రతిఫలాలు కూడా అంతే ముఖ్యమైనవి. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చినట్లయితే, అది ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి జలాంతర్గామి రవాణా నెట్‌వర్క్‌లకు ఒక నమూనాలా ఉపయోగపడుతుంది, సుదూర ప్రాంతాలను కలుపుతుంది. గొప్ప అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా ఇటువంటి అధిక-వేగం, సంభావ్యంగా విద్యుత్తుతో నడిచే రైలు నెట్‌వర్క్ అభివృద్ధి కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి.. స్థిరమైన రవాణా పరిష్కారాలను ప్రోత్సహించడానికి ప్రపంచ ప్రయత్నాలతో సమలేఖనం చేస్తుంది. విమాన ప్రయాణానికి ఆచరణీయమైన ప్రత్యామ్నాయాన్ని అందించడం ద్వారా, ఈ జలాంతర్గామి రైల్వే మరింత పచ్చని భవిష్యత్తుకు దోహదం చేస్తుంది.ప్రస్తుతం భావన దశలో ఉన్నప్పటికీ సంబంధిత ప్రభుత్వాల నుండి కీలకమైన అనుమతి కోసం వేచి ఉన్నప్పటికీ, 2030 నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలనే ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న ఆకాంక్షను ప్రాముఖ్యతను సూచిస్తుంది. అనుమతి పొందినట్లయితే ముంబై నుండి దుబాయ్‌కి ఈ జలాంతర్గామి రైలు అంతర్జాతీయ రవాణా మౌలిక సదుపాయాల చరిత్రలో ఒక కీలక క్షణంగా నిలుస్తుంది. సముద్రాల మీదుగా వేగం .. కనెక్టివిటీ యొక్క శకాన్ని ప్రారంభిస్తుంది. ఈ సాహసోపేతమైన దృష్టి నిజంగా అద్భుతమైన వాస్తవంగా మారుతుందోనిశితంగా పరిశీలిస్తుంది.

# పార్వతీపురం వివాహితను అనంతపురం జైలర్ ఎంతలా వేధించాడంటే

**మన్యం జిల్లా :**అతడో జైలర్. కానీ.. తన వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ ఒక వివాహితను ఎంతలా వేధించాడో తెలిస్తే షాక్ తో నోట మాట రాదంతే. ఆన్ లైన పరిచయం కాస్తా స్నేహంగా మారి.. వివాహితను వేధింపులకు గురి చేసిన వైనం వెలుగు చూడటం సంచలనంగా మారింది. న్యూడ్ కాల్ చేయాలని.. అకౌంట్ నెంబరు పెడితే డబ్బులు పంపిస్తానని చెబుతూ.. తాను చెప్పినట్లుగా చేయాలని వేధింపులకు గురి చేస్తున్న జైలర్ ను అరెస్టుకు ప్రయత్నిస్తే.. అతగాడు ముందస్తు బెయిల్ పొంది గాయబ్ అయిన వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

పోలీసు వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఉత్తరాంధ్రలోని పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన వివాహిత ఫేస్ బుక్ అకౌంట్ కు కొన్నాళ్ల క్రితం జైలర్ సుబ్బారెడ్డి నుంచి ఫ్రెండ్ రిక్వెస్టు వచ్చింది. తాను జైలర్ గా పని చేస్తున్నట్లుగా చెప్పి పరిచయం పెంచుకున్నాడు. సదరు వివాహిత ఫ్రెండ్ రిక్వెస్టును ఓకే చేయటంతో వారిద్దరి మధ్య చాటింగ్ మొదలైంది. స్నేహంగా ఉన్నట్లుగా నటిస్తూ..కొన్నాళ్లకు తన పాడు బుద్ధిని బయటపెట్టాడు.న్యూడ్



కాల్స్ చేయటం.. అసభ్య మెసేజ్ లతో వేధించటం మొదలు పెట్టాడు. సదరు వివాహిత భర్త.. వారి బంధువు పోలీసు శాఖ లోనే పని చేస్తుండటంతో.. తనకు ఎదురైన వేధింపుల గురించి వివాహిత తన భర్తకు చెప్పింది. బంధువు ఏసీపీగా పని చేస్తుంటే.. బాధితురాలి భర్త ఎస్ఐగా పని చేస్తుంటారు. దీంతో.. వారు జైలర్ కు ఫోన్ చేసి హెచ్చరించారు. వేధింపులు తక్షణం ఆపేయాలని చెప్పారు. తాను స్నేహంలో భాగంగానే మెసేజ్ లు పంపానని.. తప్పుగా అనుకోవద్దని.. సారీ చెప్పి మెసేజ్ లు పంపటం ఆపేశాడు.మళ్లీ మార్చి 25 నుంచి పాడు మెసేజ్ లు చేయటం మొదలు పెట్టాడు. దీంతో.. జైలర్ వేధింపులు భరించలేని సదరు వివాహిత విశాఖ పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చికి ఫోన్ చేసి కంప్లైంట్ చేసింది. ఆయన ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తూ తక్షణం ఈ కేసును సైబర్ క్రైం పోలీసులకు అందజేశారు. వారు కేసు నమోదు చేసి.. జైలర్ ను అరెస్టు చేసేందుకు అనంతపురం వెళ్లారు. కానీ.. అప్పటికే అతడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ వ్యవహారంలో మరో ట్విస్టు ఏమంటే.. విశాఖకు వచ్చి 5వ ఏడీజే కోర్టులో ముందస్తు బెయిల్ తీసుకున్నాడు. రెండో రోజుల క్రితం విశాఖ పోలీసుల్ని కలిసి ముందస్తు బెయిల్ పత్రాల్ని అందించాడు. తాజా పరిణామాలతో జైళ్ల శాఖ డీజీకి విశాఖ పోలీసు కమిషనర్ బాగ్చి లేఖ రాశారు. ముందస్తు బెయిల్ ను రద్దు చేయాలంటూ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఉదంతం ఏపీ పోలీసు శాఖలో తీవ్ర అలజడిని టాపిక్ గా మారింది.

# జోగి ధీమానే వేరు బాస్.. విచారణ ముగిశాక ఏమన్నారంటే



**విజయవాడ :**సాధారణంగా ఏదైనా కేసు విషయంలో మాజీ మంత్రి స్థాయి ఉన్న నేతను విచారణకు పిలిస్తే సీన్ ఎలా ఉంటుంది? ఐదారేళ్ల క్రితం ఇదే ప్రశ్నను అడిగితే సమాధానం ఒకలా ఉండేది. కానీ.. వైసీపీ ప్రభుత్వంలో ఏపీలో చోటు చేసుకున్న పరిణామాలు.. నేతల మీద కేసులు.. వాటి విచారణ వేళ చోటు చేసుకునే పరిణామాల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి. కట్ చేస్తే.. ప్రస్తుతం కూటమి సర్కారులో వైసీపీ నేతల్ని విచారణకు పిలిచిన వేళ.. చోటు చేసుకుంటున్న పరిణామాలు భిన్నంగా ఉంటున్నాయి. వరంగల్ జాబ్ మేళా.. సీఎం రేవంత్‌కు నేర్పుతున్న పాఠం ఏంటి?ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఇంటి మీదకు కర్రలు.. రాళ్లతో దాడి చేసిన ఉదంతానికి సంబంధించిన కేసులో వైసీపీ నేత కం మాజీ మంత్రి జోగి రమేశ్ ను విచారించేందుకు సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో విచారణకు వెళ్లిన జోగి.. గంట కంటే తక్కువ సమయానికే బయటకు వచ్చేయటం విశేషం. మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే.. సీఐడీ లాంటి సంస్థలు విచారణకు పిలిస్తే.. నోటీసుల్లో పేర్కొన్న సమయానికి ఉండటం జరుగుతుంది. అలా చేస్తే ఆయన జోగి రమేశ్ ఎందుకు అవుతారు.విజయవాడలోని తులసీనగర్ లో ఉన్న సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు ఇస్తే.. జోగి రమేశ్ మధ్యాహ్నం పన్నెండు గంటలకు రావటం ఒక ఎత్తు అయితే..కేవలం గంట కంటే తక్కువ సమయానికే బయటకు వచ్చేశారు. 2021 సెప్టెంబరు 17న చంద్రబాబు ఇంటిపైకి పెద్ద ఎత్తున వాహనాలతో దండయాత్రగా కర్రలు.. రాళ్లు పట్టుకొని ఎందుకు వెళ్లారు? దాడి చేయాలన్న ప్లాన్ లేకపోతే అలా ఎందుకు వెళ్లినట్లు? అని అడగ్గా.. కర్రలు.. రాళ్లను పట్టుకొని తాము వెళ్లలేదని చెప్పినట్లుగా తెలుస్తోంది.ప్రస్తుత అసెంబ్లీ సభాపతి అయ్యన్నపాత్రుడు నాటి సీఎం జగన్ పై అసభ్య వ్యాఖ్యలు చేసినందుకు నిరసన తెలిపేందుకు చంద్రబాబు ఇంటికి వెళ్లినట్లుగా పేర్కొన్నారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. జోగి రమేశ్ చెప్పిన మాటల్ని విన్న సీఐడీ అధికారులు.. దానికి కౌంటర్ గా తమ వద్ద ఆధారాల్ని చూపించాల్సి ఉందని.. అలాంటిదేమీ జరగలేదన్న విమర్శ వినిపిస్తోంది. విచారణ అనంతరం జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.రెడ్ బుక్ పేరుతో మహా అయితే ఇంకో ఏడాది పాటు తమపై కేసులు పెడతారని.. ఆ తర్వాత ఆ రెడ్ బుక్ ఎక్కడ ఉంటుందో? అంటూ అభ్యంతరకర భాషతో వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు.. లోకేశ్ లు అధికారం ఉందని విర్రవీగుతున్నారని.. తమపై కేసులు పెడితే మహా అయితే రెండు.. మూడు నెలలు జైల్లో ఉంచుతారని.. అంతకు మించి ఏం చేయగలరంటూ వేస్తున్న ప్రశ్నలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. విపక్షంలో ఉండి కూడా 'ఫైర్' పుట్టేలా మాట్లాడుతున్న జోగి రమేశ్ మరోసారి సంచలనంగా మారారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పర్యావరణ ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కన్నుమూశారు



**ఖమ్మం:**పర్యావరణ ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కన్నుమూశారు ఆయన వయస్సు 87 సంవత్సరాలు. ఈ తెల్లవారు జామున ఖమ్మంలోని తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగా ఆయన మరణించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.ఆయన అసలు పేరు దరిపల్లి రామయ్య. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి ఆయన స్వస్థలం. విస్తృతంగా మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం, విత్తనాలు- మొక్కలను పంచడం వల్ల వనజీవి రామయ్యగా గుర్తింపు పొందారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణం, మొక్కల పెంపకం పట్ల ఆసక్తి కలిగింది. జీవితాంతం దాన్ని కొనసాగించారు.80 సంవత్సరాల వయస్సులోనూ విస్తృతంగా మొక్కలను నాటారు. కోటికిపైగా మొక్కలను నాటారు. సామాజిక అడవుల పెంపకం, అటవీ సంరక్షణ ప్రచారకర్తగా వ్యవహరించారు. పర్యావరణ రంగంలో ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ తొలిసారిగా 1995లో తొలిసారిగా కృషి సేవ అవార్డును అందుకున్నారు.2017లో పద్మశ్రీ అవార్డు ఆయనను వరించింది. అప్పటి రాష్ట్రపతి ప్రణభ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందు కున్నారు. అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ గౌరవ డాక్టరేట్ సైతం ఆయన అందుకున్నారు. ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా చెట్లు నాటడాన్ని ఆయనకు అలవాటు.

# మీర్పేట్ డివిజన్ లో "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" యాత్ర

**ఉప్పల్, ఏప్రిల్ 12 (న్యూస్ 9):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు "జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమం మీర్పేట ఎన్టీఆర్ నగర్, అన్నపూర్ణ కాలనీలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షుడు పోలేపాక అంజయ్య, డివిజన్ కోఆర్డినేటర్ సీతారాం రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని అవమానించేలా ఉన్నాయని అభిప్రాయపడిన నాయకులు, ఆయన రాజీనామా చేయాలంటూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్,



డివిజన్ ఉపాధ్యక్షుడు భానురి నిక్కి గౌడ్, అనిల్, సూరి, జెమ్మి, రాజు, జానీ, కృష్ణ నాయక్, అంజయ్య, రాజేష్, లాజర్, మహేందర్, గణేష్, టిల్లు, సతీష్, సమ్మయ్య, సుధాకర్, ఆదామ్, శ్రీను మహిళా నాయకురాలు బి. సునీత, మరియా రాణి, యాదమ్మ, ఎల్లమ్మ, భారతమ్మ, సునీత, యువజన కాంగ్రెస్, విద్యార్థి నాయకులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

# గావ్ చలో బస్తి చలో కార్యక్రమంలో జాతీయ నాయకుడు నానావత్ బిక్కునాథ్ నాయక్

**పోచారం 12 ఏప్రిల్ (న్యూస్9) ప్రతినిధి:** మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపుమేరకు 11,12,13 ఈ మూడు తేదీలలో "గావ్ చలో బస్తి చలో" కార్యక్రమాన్ని చేపట్టిన బిజెపి ఎస్టి మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు, తమిళనాడు రాష్ట్ర ఇంచార్జ్ నానావత్ బిక్కునాథ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దీని సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముందుగా దేశ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు హనుమాన్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా "గావ్ చలో బస్తీ చలో" కార్యక్రమంలో భాగంగా ఈరోజు భారత ప్రధాని చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి ఎస్.టి, ఎస్.సి, బి.సి. మైనార్టీ వర్గాలకు ఆయన చేస్తున్న పథకాలు, సేవలు గురించి ఈరోజు పోచారం మున్సిపల్, అన్నాజిగూడలోని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా వక్ఫ్ బోర్డ్ విషయం కూడా ప్రస్తావిస్తూ... ఈ వక్ఫ్ బోర్డు మన భారతదేశంలో ఉన్న ముస్లింలకు మంచి జరిగే విధంగా



ప్రధానమంత్రి చేస్తున్న మంచి పనిని మన దేశంలో ఉన్న 250 పార్టీలు ఉండగా వక్ఫ్ బోర్డును 22 ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తు వీళ్ళ స్వార్థాల కోసం ముందుకు సాగకుండా చేస్తున్నారే తప్ప దేశ ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచన వారికి లేదని ఆయన అన్నారు. ఇలానే కొనసాగితే ఆ పార్టీలను వ్యతిరేకించటానికైనా సిద్ధంగా ఉన్నామని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు ధారావత్ తౌరియా నాయక్, ఇంచార్జ్ నర్సింగ్ రావు, రాజా రమేష్, శ్రీకాంత్, డి. ఆకాష్, ఆర్. వెంకటేష్ మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ సిద్ధార్థ విజయ దుందుభి

**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలంలో శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థల యాజమాన్యం గత 36 సంవత్సరాలుగా నిర్విరామంగా ఉత్తమ ఫలితాలను అందిస్తున్న ఏకైక విద్యా సంస్థ శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థ అని అదే పరంపరలో ఈ యేడాది కూడా జూనియర్ ఇంటర్ యంపిసి లో 466 మార్కులతో ఎ పూజిత మొదటి స్థానం సాధించగా 465 మార్కులతో కె లోహిత,463 జె నీరజా ప్రియ,463 మార్కులతో యండిఅబ్దుల్ రహీమ్,463 బి శ్రీభవ్య లు సాధించగా సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 986 మార్కులతో కె,అంజనాదేవిలు,సీనియర్ ఇంటర్ బిపిసిలో 986 మార్కులతో యన్ ప్రవల్లిక,ఎన్ మౌనిక లు ఘన విజయం సాధించటం జరిగింది ఈ సందర్భంగా శ్రీ సిద్ధార్థ విద్యా




సంస్థ యాజమాన్యం చైర్ పర్సన్ మేడా మోహనరావు, డైరెక్టర్స్ మేడా హర్ష,దీప్తి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియచేసారు.

# ఐడియాస్ సేవా సంస్థ నందు ఐటిడిపిమండల అధ్యక్షుడి పుట్టిన రోజు వేడుకలు



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని ఐడియాస్ సేవా సంస్థ నందు ఐటిడిపి తిరువూరు మండల అధ్యక్షులు చెన్ను సాంబశివరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం ఐటీడీపి తిరువూరు నియోజకవర్గ కుటుంబ సభ్యులు ఐడియా సేవా సంస్థ అనాధ పిల్లల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఐడియా సేవా సంస్థకు 50 కేజీలు రైస్ సంస్థలోని చిన్నారులకు విరాళంగా ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో సాంబశివరావు స్నేహితులు,ఐటిడిపి కుటుంబ సభ్యులు ,ఐడియాస్ సేవా సంస్థ చిల్డ్రన్స్ వారి సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు సంస్థ చైర్మన్ అవారి శారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాగ్దాని లక్ష్మీనారాయణ, తుమ్మలపల్లి వెంకట పుల్లారావు,గోసు చిన్ని,ఉప్పేల నరసారెడ్డి,గోసు జమల రావు,ఎడ్ల తిరుపతిరావు,గోదా రామ శేఖర్,గడిచర్ల మారిష్,పోతుల సురేష్,కొంగల శ్రీనివాస్ రావు,గుర్రం సురేష్,ఖమ్మంపాటి రాజా,పట్టేం రఘు,గోడ్డేటి వీర రాఘవులు, పెరుమాళ్ళ రవీంద్ర,వలప్పన బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాయు కాలుష్య విశ్వరూపాన్నిచెప్పే తాజా రిపోర్టు



**హైదరాబాద్** :విస్మయానికి గురి చేసే రిపోర్టు ఒకటి బయటకు వచ్చింది. వాయు కాలుష్యం గురించి తరచూ వింటూ ఉంటాం. దీని తీవ్రత గురించి తెలిసింది తక్కువన్న విషయం తాజా రిపోర్టులో పేర్కొన్న అంశాల్ని చదివినప్పుడు అర్థమవుతుంది. వాయు కాలుష్యం ఎంత అపాయ కరమన్న విషయంతో పాటు.. ఇది మనిషి ఆరోగ్యం మీద ఎంతటి దారుణ ప్రభావాన్ని చూపుతుందో వెల్లడైంది. చివరకు ఈ వాయు కాలుష్యం గర్భస్థ శిశువుల్ని విడిచి పెట్టటం లేదన్న విషయాన్ని హైదరాబాద్ కు చెందిన వైద్యురాలు కంచన్ తన పరిశోధనలో గుర్తించారు.వాయుకాలుష్యం పెద్దల్ని మాత్రమే కాదు.. గర్భంలోని శిశువుల్ని కూడా విడిచిపెట్టటం లేదని.. దీని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందన్న విషయం వెలుగు చూసింది. వాయు కాలుష్యం కారణంగా నవజాత శిశువులు అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారని.. తల్లి గర్భం నుంచి బయటకు రాగానే ఇబ్బందులు పడుతున్నట్లుగా పేర్కొన్నారు. రిపోర్టులో పేర్కొన్న అంశాల్ని చూస్తే..- గడిచిన ఐదేళ్లలో హైదరాబాద్ లో ఆస్థమాతో పుట్టే పిల్లల సంఖ్య ఏకంగా 20 శాతం పెరిగింది. తక్కువ బరువుతో పుడుతున్న పిల్లల సంఖ్య 15 శాతం పెరిగింది.- కార్బన్ డయాక్సైడ్.. నైట్రోజన్ ఆక్సైడ్ లాంటి హానికరమైన ఉద్గారాలు కలిసిన కలుషిత గాలిని గర్భిణులు పీల్చటం వల్ల పిల్లలు తక్కువ బరువుతో పుట్టటం.. ఆస్థమా బారిన పడుతున్నారు.- గర్భిణులు కాలుష్యం బారిన పడితే కడుపులో ఉండే శిశువు శ్వాసకోశ అవయవాల ఎదుగుదల సరిగా ఉండట్లేదు. ఆసుపత్రులకు వచ్చే పిల్లల్లో 50 శాతం మందికి శ్వాసకోశ సమస్యలు ఏర్పడుతున్నాయి.- 30-40 శాతం పిల్లలకు అలర్జీ.. అస్థమా.. గురక.. అలర్జీ రినైటిస్ వంటి జబ్బులు ఉంటున్నాయి.

## ఏపీ సర్కార్ గుడ్ న్యూస్.. ఆక్వా రైతులకు పండుగే



**అమెరికా:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల్ని పెంచడంతో ఎగుమతులు నిలిచి పోయి సంక్షోభంలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ముఖ్యంగా రొయ్యల రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకుని వారి విజ్ఞప్తి మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. రొయ్యల మేత ధరను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రైతులకు భారీ ఊరట లభించనుంది. ఈ మేరకు రొయ్యల మేత తయారీదారుల సంఘం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది.పూర్తి వివరాల్లోకి వెళితే... అమెరికాకు రొయ్యల ఎగుమతులు నిలిచిపోవడంతో ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది మంది ఆక్వా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో రొయ్యల సాగు ఖర్చును తగ్గించేందుకు రొయ్యల మేత ధరను తగ్గించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. రైతుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. రొయ్యల మేత తయారీదారులతో చర్చలు జరిపి ధరలు తగ్గించేందుకు వారిని ఒప్పించింది.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రొయ్యల మేత తయారీదారుల సంఘం అధ్యక్షుడు బీద మస్తాన్ రావు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో రొయ్యల మేత ధరను కిలోకు ఏకంగా 4 రూపాయల చొప్పున తగ్గిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని రొయ్యల రైతులు ఇకపై కొనుగోలు చేసే ప్రతి కిలో మేతపై 4 రూపాయలు ఆదా చేసుకోనున్నారు. ఎగుమతులు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య రైతులకు నిజంగా ఊరటనిచ్చే అంశం.అమెరికాకు ఎగుమతుల విషయంలో ఇప్పట్లో స్పష్టత వచ్చే అవకాశం లేకపోవడంతో, రాష్ట్రంలోని రొయ్యల రైతులు దేశీయంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో రొయ్యల మేత ధర తగ్గడం వారికి మరింత ఊతమిస్తుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆక్వా రంగంలోని రైతులకు ఒక పెద్ద ఊరటగా చెప్పుకోవచ్చు.

## హనుమాన్ జయంతి సందర్భంగా హెచ్ బి కాలనిలో హిందూ స్వాభిమాన్ యాత్ర



**ఉప్పల్, ఏప్రిల్ 12 (న్యూస్ 9):** హనుమాన్ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం, మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్‌లో బజరంగ్ దళ్ గోపాల్ చారి ఆధ్వర్యంలో హిందూ స్వాభిమాన్ యాత్ర ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్ మునుగంటి, రాష్ట్ర నేత బ్రహ్మచారి, సంఘ సేవకుడు చిన్న, తిమ్మారెడ్డి, రజినీకాంత్, సూర్యప్రకాశ్, బాలరాజ్, దేవేందర్, రాము, రాజు, రమణ, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ యాత్రలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొని హిందూ ఐక్యతకు, సాంస్కృతిక గౌరవానికి తమ మద్దతును ప్రకటించారు.

## రేపు పక్షుల కోసం గూళ్ళు, నీళ్ల తొట్టిలు, దాన ఉచిత పంపిణీ

**ఉప్పల్, ఏప్రిల్ 12(న్యూస్ 9):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా పక్షులకు గూళ్ళు, నీళ్ల తొట్టిలు, పక్షుల దానం ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ప్రముఖ పర్యావరణ వేత్త నంబూరి కృష్ణంరాజు తెలిపారు.ఈ కార్యక్రమం ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కాప్రా ఈశ్వర్‌పురి కాలనీలోని గణేష్ మార్బుల్స్ వెనక వీధిలో ఉన్న ఆయన నివాస ప్రాంగణంలో నిర్వహించబడుతుంది. పక్షుల సంరక్షణలో భాగంగా అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పర్యావరణ ప్రేమికులకు విజ్ఞప్తి

# పదేళ్లలో గులాబీ సర్కారు వేలం వేసింది ఎన్ని ఎకరాలంటే



**గచ్చిబౌలి** :కంచ గచ్చిబౌలిలో టీజీఐఐసీ (తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ)కు చెందిన 400 ఎకరాల భూముల్ని అమ్మే విషయంలో జరుగుతున్న రచ్చ తెలిసిందే. ఈ భూముల వేలాన్ని అడ్డుకునేందుకు విపక్ష బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలు అన్ని ఇన్ని కావు. ఒకవేళ ఈ భూముల్ని ప్రభుత్వం వేలం వేస్తే.. తర్వాత తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాన్ని రద్దు చేస్తామని.. అందుకే వాటి జోలికి ఏ సంస్థ రావొద్దంటూ బీఆర్ఎస్ కీలక నేత కేటీఆర్ చేసిన హెచ్చరిక పెను సంచనలంగా మారింది.తెలంగాణలో ఈ తరహా హెచ్చరికలు ఇదే తొలిసారి. కేటీఆర్ వార్నింగ్ కొత్త చర్చకు తెర తీసినట్లైంది. పదేళ్ల కేసీఆర్ సర్కారులో ఇదే సంస్థకు చెందిన భూముల్ని వేలం వేశారా? వేస్తే ఎంత వేశారు? ఎంత ఆదాయం వచ్చింది? లాంటి ప్రశ్నలు తెర మీదకు వస్తున్నాయి. ఇదే సమయంలో టీజీఐఐసీ యాజమాన్యంలో ఉన్న భూములు ఎన్ని అన్న అంశంపైనా చర్చ జరుగుతోంది.ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికినప్పుడు వచ్చే సమాచారం ఆసక్తికరంగానే కాదు.. ఆశ్చర్యానికి కలిగించేలా ఉండటం విశేషం. దేశంలోనే అత్యధిక పారిశ్రామిక ల్యాండ్ బ్యాంక్ ఈ సంస్థ సొంతంగా చెప్పొచ్చు. దేశంలోని ఇతర సంస్థలతో పోలిస్తే.. టీజీఐఐసీ వద్ద అత్యధికంగా 1.5 లక్షల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉన్నట్లుగా తేలింది. ల్యాండ్ బ్యాంక్ పరంగా చూస్తే తెలంగాణ తర్వాత స్థానంలో మహారాష్ట్ర వద్ద 48,437 ఎకరాలు.. తమిళనాడు వద్ద 48,198 ఎకరాలు ఉన్నాయి. తర్వాతి స్థానాల్లో ఏపీ.. గుజరాత్..కర్ణాటక.. ఉత్తరప్రదేశ్.. రాజస్తాన్.. మధ్యప్రదేశ్.. హర్యానా రాష్ట్రాల పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థల వద్ద గణనీయమైన ల్యాండ్ బ్యాంక్ ఉన్నట్లుగా చెప్పొచ్చు.ఇక.. టీజీఐఐసీ వద్ద ఉన్న భూముల్ని పదేళ్ల కేసీఆర్ సర్కారు అమ్మిందా? అంటే.. ఎందుకు అమ్మలేదన్న సమాధానం వెంటనే వస్తుంది. నిధులు అవసరమైన ప్రతిసారీ పారిశ్రామిక అభివృద్ధి పేరుతో వేలం వేసిన వైనం కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఏర్పడిన గులాబీ సర్కారు తాను పాలించిన మొత్తం పదేళ్ల కాలంలో (తొమ్మిదిన్నరేళ్లు అనుకోండి) టీజీఐఐసీ భూముల వేలం ప్రక్రియ ద్వారా సమకూర్చుకున్న ఆదాయం అక్షరాల రూ.21వేల కోట్లుగా చెప్పాలి.టీజీఐఐసీ సంస్థ కొన్నిసార్లు సొంతంగా.. మరికొన్ని సందర్భాల్లో హెచ్ఎండీఏ తో కలిసి భూముల వేలాన్ని వేసింది. 2014 నుంచి 2023 మధ్య కాలంలో ఈ సంస్థలు వివిధ సందర్భాల్లో 811 ఎకరాల్ని వేలం వేసింది. ఇందులో కొన్ని ప్రైవేటు సంస్థలకు కేటాయింపులు జరిపింది. కోకాపేట.. ఖానామెట్ లో భూముల్ని వేలం ద్వారా కేసీఆర్ సర్కారు అప్పట్లో రూ.10వేల కోట్లు సమకూర్చుకోవటం తెలిసిందే.

ఇదే బాట పట్టింది రేవంత సర్కారు. కంచ గచ్చిబౌలి సర్వే నెంబరు 25(పి)లో ఉన్న 400 ఎకరాల్ని తనఖా పెట్టిన సర్కారు రూ.10వేల కోట్ల రుణ సమీకరణ చేపట్టింది. రైతు భరోసా ఇచ్చేందుకు ఈ నిధుల్ని ఖర్చు చేయనున్నట్లుగా ప్రకటించింది. ఆ తాకట్టులో ఉన్న భూముల్ని డెవలప్ చేసి వేలం ద్వారా రూ.20 వేల నుంచి రూ.30వేల కోట్ల మేర నిధులు సమకూర్చుకోవాలన్న ఆలోచన చేసింది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు జరిగిన పోరాటం గురించి అందరికి తెలిసిందే. ఇక్కడో పాయింట్ ప్రస్తావించాలి. పదేళ్ల పాలనలో 811 ఎకరాల్ని ఎలాంటి వివాదం తెర మీదకు రాకుండా అమ్మేసిన కేసీఆర్ సర్కారు.. అందుకు భిన్నంగా రేవంత్ సర్కారు వేలాన్ని అడ్డుకుంటున్న తీరు.. ఉండలేం.

# 2025లో ఎలాన్ మస్క్‌కు రూ. 10.1 లక్షల కోట్ల నష్టం



**అమెరికా:**టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌కు 2025 సంవత్సరం ఆర్థికంగా కలిసి రాలేదు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఈ సంవత్సరం ప్రారంభం నుండి ఆయన తన నికర విలువలో ఏకంగా 121 బిలియన్ డాలర్లకు పైగా నష్టపోయారు. ఇది మన భారతీయ కరెన్సీలో సుమారుగా రూ. 10.1 లక్షల కోట్లకు సమానం. ప్రపంచంలోని టాప్ 10 అత్యంత ధనవంతుల జాబితాలో ఈ ఏడాది అత్యధికంగా నష్టపోయిన వ్యక్తిగా మస్క్ నిలిచారు.ఈ భారీ నష్టం ఉన్నప్పటికీ ఏప్రిల్ 10 నాటికి అంచనా వేసిన 311 బిలియన్ డాలర్ల నికర విలువతో ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. అయితే ఆయన సంపద వేగంగా క్షీణిస్తుండటం గమనార్హం.ఇతర బిలియనీర్లు కూడా ఈ కాలంలో నష్టాలను చవిచూశారు. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ 36.5 బిలియన్ డాలర్లు, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ 13.9 బిలియన్ డాలర్లు , మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 2.57 బిలియన్ డాలర్లు నష్టపోయారు. అయితే ఈ నష్టాలు మస్క్ నష్టంతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయి.ఎలాన్ మస్క్ ఇంత భారీగా నష్టపోవడానికి ప్రధాన కారణం టెస్లా కంపెనీ షేర్ల విలువ గణనీయంగా పడిపోవడమే. కంపెనీ పనితీరుపై పెట్టుబడిదారులు ఆందోళన చెందడం.. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న అస్థిరత్వం దీనికి ముఖ్య కారణాలుగా తెలుస్తున్నాయి.ఒక్క మూడు రోజుల వ్యవధిలోనే, ప్రపంచంలోని టాప్ 10 అత్యంత ధనవంతులు కలిసి మొత్తం 172 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయారు. ఇందులో ఎలాన్ మస్క్ ఒక్కరే 35 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూడటం ఆయన ఆర్థిక పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.మస్క్ సంపదలో ఎక్కువ భాగం ఆయనకు టెస్లా, స్పేస్ఎక్స్ వంటి ప్రముఖ కంపెనీలలో ఉన్న వాటాల ద్వారా వచ్చింది. ఆయన నికర విలువ డిసెంబర్ 2024లో అత్యధికంగా 400 బిలియన్ డాలర్లకు పైగా చేరుకుంది. అయితే, అప్పటి నుండి ఆయన సంపద క్రమంగా తగ్గుతూ వస్తోంది.ఇటీవల కాలంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఆయనకున్న సంబంధాలు.. ఫెడరల్ ప్రభుత్వంతో ఆయన చేస్తున్న సహకారం కొంతమంది పెట్టుబడిదారులలో ఆందోళన కలిగిస్తోంది. మస్క్ తన దృష్టిని టెస్లాపై నుండి మరల్చి రాజకీయాలపై కేంద్రీకరిస్తున్నారనే భయం వారిలో నెలకొంది.దీనికి తోడు, ఇటీవల టెస్లా కంపెనీకి చెందిన కొన్ని సౌకర్యాలపై జరిగిన విధ్వంసం.. కాల్పుల ఘటనలు ఆందోళనలను మరింత పెంచాయి. ఈ ఘటనలపై అధికారులు రాజకీయ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు.ప్రస్తుతానికి, టెస్లా షేర్ల విలువ క్షీణించడం కొనసాగుతోంది. ఇది ఎలాన్ మస్క్ యొక్క వ్యక్తిగత సంపదపై మరింత ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. రానున్న రోజుల్లో ఆయన ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# ఫ్యాక్ట్ చెక్ తిరుమల గోశాలలో గోవుల మరణం.. ప్రచారంలో నిజమెంత



**తిరుమల:**తిరుమల పుణ్యక్షేత్రం ఎల్లప్పుడూ రాజకీయ వివాదాలకు కేంద్రంగా నిలుస్తూ వస్తోంది. హిందూ సమాజంలో అత్యంత పవిత్ర స్థలమైన తిరుమలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం సరైనది కానప్పటికీ, గతంలో అనేక సందర్భాల్లో ఇది జరిగింది. ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును లక్ష్యంగా చేసుకుని ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు సంచలనం సృష్టించిన పింక్ డైమండ్ వివాదం తరువాత, ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) గోశాల సమస్యను తెరపైకి తీసుకువచ్చింది.

ఈరోజు ఉదయం వైసీపీ తన అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా కొన్ని ఫోటోలను విడుదల చేసింది. తిరుమలలోని గోశాలలో వందకు పైగా ఆవులు మరణించాయని ఆ పార్టీ ఆరోపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి నెలకొందని వైసీపీ పేర్కొంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే వైసీపీ ఈ వ్యూహాన్ని అమలు చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే టీటీడీ వెంటనే ఈ ఆరోపణలను ఖండించింది. కొద్దిసేపటి తర్వాత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ట్వీట్ చేస్తూ "టీటీడీ గోశాలల్లో ఆవులు మరణించాయని సోషల్ మీడియాలో జరుగుతున్న నిరాధారమైన.. దుష్ప్రచారాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. టీటీడీ వాస్తవాలను స్పష్టం చేసింది. వైసీపీ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి.. రెచ్చగొట్టడానికి చేస్తున్న ఈ తప్పుడు కథనాన్ని నమ్మవద్దని భక్తులను కోరుతున్నాను" అని స్పష్టం చేశారు.గతంలో వైసీపీ పాలనలో తిరుమల లడ్డూల నాణ్యతపై చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై విచారణ జరిపి కొందరిని అరెస్టు కూడా చేశారు. ఈ ఘటన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం యొక్క ప్రతిష్టను బాగా దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడుపై ఎదురుదాడి చేసేందుకే వైసీపీ ఇప్పుడు గోశాల అంశాన్ని తెరపైకి తెచ్చిందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉండగా గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తిరుమలలో పింక్ డైమండ్ అదృశ్యం అయిందంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, ఈ ఆరోపణలకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. చంద్రబాబు నాయుడు కూడా ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. చివరికి, ఆ ఆరోపణలు అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ చేసిన నిరాధారమైన ప్రచారమని తేలింది. ఇప్పుడు వైసీపీ గోశాల సమస్యను తెరపైకి తీసుకురావడం గమనార్హం. గతంలో పింక్ డైమండ్ ఆరోపణలపై చంద్రబాబు నాయుడు స్పందించడానికి కొంత సమయం తీసుకున్నప్పటికీ, ఈసారి ఆయన ప్రభుత్వం వెంటనే తిప్పికొట్టారు.

# రచ్చరచ్చ.. పోలీసులపై గోరంట్ల మాధవ్ జులుం..

**రాజమండ్రి:**వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు అర్ధరాత్రి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో మాధవ్ తో పాటు మరో ఐదుగురికి గుంటూరు కోర్టు న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో వారిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. గోరంట్ల మాధవ్ అరెస్టు నుంచి రిమాండ్ వరకు అనేక మలుపులు చోటు చేసుకున్నాయి.వివరాల్లోకి వెళితే.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్ ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, పోలీసులు ఆయన్ను పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా, మార్గమధ్యలో తన అనుచరులతో కలిసి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అడ్డుకుని దాడికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు ఎలాగోలా చేబ్రోలు కిరణ్ ను రక్షించి, ఈ ఘటనకు సంబంధించి గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేశారు.అనంతరం పోలీసు కస్టడీలో ఉన్న చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో నిందితుడిగా ఉన్న గోరంట్ల మాధవ్ ను మీడియా ముందు హాజరుపరచడానికి గుంటూరు పోలీసులు ప్రయత్నించారు. అయితే మాజీ ఎంపీగా ఉన్న తనను నేరస్తుడిలా మీడియా ముందు ఎలా ప్రవేశపెడతారని గోరంట్ల మాధవ్ ప్రశ్నించారు. పోలీసులతో



వాగ్వాదానికి కూడా దిగారు. ఈ కారణంగా పోలీసులు ఆయన్ను మీడియా ముందుకు తీసుకురాకుండానే వైద్య పరీక్షలు నిర్వహించి నేరుగా కోర్టుకు తరలించారు.గుంటూరు కోర్టులో గోరంట్ల మాధవ్ ను.. చేబ్రోలు కిరణ్ పై దాడి చేసిన కేసులో పోలీసులు రిమాండ్ కోరారు. దీనిపై విచారణ జరిపిన గుంటూరు కోర్టు న్యాయమూర్తి గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురికి రెండు వారాల రిమాండ్ విధించారు. అయితే, వీరిని నెల్లూరు కోర్టుకు తరలించాలని మొదట ఆదేశించారు. కానీ, నెల్లూరు జైలులో సరైన ఏర్పాట్లు లేవని, అక్కడకు పంపితే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఇంటర్ ఫలితాల్లో పదేళ్ళ రికార్డ్ బ్రేక్

**అమరావతి :**ఆంధ్ర ప్రదేశ్ లోని లక్షలాది మంది యువతీయువకులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఫలితాలను విడుదల చేసారు. ఫస్ట్ ఇయర్ తో పాటు సెకండ్ ఇయర్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 10.5 లక్షలమంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాసారు. మార్చి 1 నుండి 20 వరకు ఈ పరీక్షలు జరిగాయి. ఇలా పరీక్షలు పూర్తయిన నెల రోజుల్లోపే మూల్యాంకనం పూర్తిచేసి ఫలితాలను వెల్లడించారు. ఇందుకోసం ఏపీ ఇంటర్మీడియట్ బోర్డ్ పక్కా ప్రణాళికతో పనిచేసింది. ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులు ఆన్ లైన్ లో వెబ్ సైట్ నుండి తమ రిజల్ట్ తెలుసుకోవచ్చు. లేదంటే మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 మెసేజ్ పంపడం ద్వారా తెలుసుకోవచ్చు. అలాగే మరికొన్ని వెబ్ సైట్స్ ద్వారా



కూడా ఫలితాలను తెలుసుకోవచ్చు. తాజాగా వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలు రికార్డులు బద్దలుగొట్టాయి. ఈ విషయాన్ని స్వయంగా విద్యాశాఖమంత్రి లోకేష్ ట్విట్టర్ వేదికన వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం 47 శాతం, రెండో సంవత్సరం 69 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత పదేళ్లలో ఈ స్థాయిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పాస్ పర్సంటేజ్ నమోదయ్యింది లేదన్నారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ జనరల్ ఫస్ట్ ఇయర్ లో 50314 మంది పరీక్ష రాస్తే 23799 మంది ఉత్తీర్ణత సాధించారు... అంటే ఉత్తీర్ణ శాతం 47. అదే సెకండ్ ఇయర్ లో 39783 మంది పరీక్ష రాస్తే 27276 మంది ఉత్తీర్ణులయ్యారు... అంటే ఉత్తీర్ణత శాతం 69. ఇందులో ఫస్ట్ ఇయర్ లో 39 శాతం అబ్బాయిలు, 55 శాతం అమ్మాయిలు పాసయ్యారు. అదే సెకండ్ ఇయర్ లో 62 శాతం అబ్బాయిలు, 74 శాతం అమ్మాయిలు పాసయ్యారు. ఇక ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ ఒకేషనల్ చదివేవారిలో ఫస్ట్ ఇయర్ పరీక్షలు 16229 మంది రాస్తే 10387 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 64. అదే సెకండ్ ఇయర్ లో 13702 మంది పరీక్ష రాస్తే 11184 మంది పాసయ్యారు. ఇది 82 శాతం ఉత్తీర్ణత. వీరిలో ఫస్ట్ ఆయర్ అబ్బాయిలు 52 శాతం, అమ్మాయిలు 77 శాతం, సెకండ్ ఇయర్ అబ్బాయిలు 73, అమ్మాయిలు 90 శాతం పాసయ్యారు.మొత్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కాలేజీల పాస్ పర్సంటేజ్ తీసుకున్నా గత పదేళ్లలో ఇదే అత్యుత్తమం అని లోకేష్ తెలిపారు. ఈసారి ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ లో ఉత్తీర్ణత శాతం 70 కాగా సెకండ్ ఇయర్ లో అయితే ఏకంగా 83 శాతం. గత పదేళ్ల ఫలితాలను పరిశీలిస్తే ఈస్థాయిలో ఎప్పుడూ ఫలితాలు రాలేవని లోకేష్ తెలిపారు.ఈసారి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూటమి ప్రభుత్వం కల్పించిన మౌలిక సదుపాయాలతో పాటు బోధనా ప్రమాణాలను పెంచడమే ఈ అత్యుత్తమ పలితాలకు కారణమన్నారు నారా లోకేష్.

## గౌలిగూడ నుంచి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర

**హైదరాబాద్ :**హైదరాబాద్ హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో హనుమాన్ శోభాయాత్ర గౌలిగూడ నుంచి నేటి మధ్యాహ్నం ప్రారంభమైంది.. గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్ లోని తాడ్ బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగనుంది. భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. ఈ



శోభాయాత్రలో వేలాది వాహనాలతో పాటు లక్షలాది మంది భక్తులు పాల్గొనడటంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిం చారు.శోభాయాత్ర వెళ్లే మార్గంలో శోభాయాత్ర వెళ్లే మార్గంలో పోలీసులు హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. శోభాయాత్ర ప్రారంభం కానుండటంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు వాహనదారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు.

## నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి..



**అన్నమయ్య జిల్లా:**రైల్వే కోడూరు ముగ్గురు చిన్నారులు.. అల్లారు ము ద్దుగా మాట్లాడుతూ.. ఆడుతూ పాడు తూ అల్లరి చేస్తూ అప్పటివరకు కళ్లము ందు కనిపిం చారు. సడెన్‌గా.. కనిపిం చకుండా పో యారు.. ఆడుకుంటూ ఆడు కుంటూ.. ఓ నీటి గుంత దగ్గరకు వెళ్లారు.. అలా వెళ్లిన ముగ్గురు చిన్నారులు కూడా నీటి గుంటలో పడి మృత్యువాత పడ్డారు.. ఆడుకోవడానికి బయటకు వెళ్లిన చిన్నారులు అటు నుంచి అటే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నీటి కుంటలో దిగిన ముగ్గురు చిన్నారులు మృతి చెందిన ఈ విషాద ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి మండలం ఎం రాచపల్లిలో చోటుచేసుకుంది. స్థానికంగా మట్టి కోసం తవ్విన గుంతలో ఇరుక్కుపోయి విజయ్ (6), దేవాన్ష్ (6), యశ్వంత్ (7) మృతిచెందారు.శుక్రవారం ఇంటి పరిసర ప్రాంతంలో మట్టికోసం తవ్విన గుంట వద్దకు ముగ్గురు చిన్నారులు ఆడుకోవడానికి వెళ్ళారు. సాయంత్రం వేళ ఆడుకుంటూ ఇంటి నుంచి వెళ్లిన పిల్లలు.. ఇలా మృత్యువాత పడటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో మట్టికోసం ఇటీవల గుంత తవ్వారు.. అయితే.. ఆతవ్విన గుంతలో గత వారం కురిసిన వర్షానికి నీరు నిండటంతో నీటిలో ఆడుకుంటూ చిన్నారులు మృత్యువాత పడ్డారు. ఆడుకోవడానికి వెళ్ళిన పిల్లలు రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో గాలించారు.. చివరకు నీటి గుంతలో వెతకగా..

చిన్నారులు ఇరుక్కుపోయి విగత జీవులుగా కనిపించారు..వెంటనే వారిని బయటకు తీసి స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే వారు చనిపోయారని వైద్యులు ధ్రువీకరించారు.

దీంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాణా తీసుకురావటం ఓకే.. అసలైన విజయం హెడ్లీ వచ్చినప్పుడే

**ముంబయి:**78 గంటల పాటు 10 మంది ఉగ్రవాదులు దేశ ఆర్థిక రాజధాని ముంబయి మీద చేసిన దాడి.. ఆ సందర్భంగా చోటు చేసుకున్న మరణాలు.. దారుణ హింస చరిత్రలో మర్చిపోలేనిది. పోయిన ప్రాణాల కుటుంబాలు తమ జీవితాల్లో కోలుకోలేని దెబ్బగా మారిన ఈ మారణహోమానికి కర్త..కర్మ.. క్రియ లాంటోళ్లను అస్సలు వదిలిపెట్టకూడదు. పట్టుదలతో ప్రయత్నిస్తూ ఎట్టకేలకు కీలక కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ రాణాను భారత్ కు తీసుకురావటం దౌత్య విజయమే. ఇతడితో పాటు ఈ మొత్తం మారణహోమానికి మాస్టర్ మైండ్ గా పేర్కొనే డేవిడ్ హెడ్లీని భారత్ కు తీసుకురాగలిగితే.. అసలైన విజయం సొంతమైనట్లుగా చెబుతున్నారు.రాణా తీసుకురావటం వల్ల జరిగే మేలు కంటే.. హెడ్లీని భారత్ కు తీసుకొస్తే జరిగే మేలు ఎంతో ఎక్కువంటారు కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి జీకే పిళ్లై. రాణా పాత్రను తక్కువగా అంచనా వేయటానికి వీల్లేదు. రానున్న పది రోజుల్లో ఎన్ఐఎన్ విచారణలో అతడు వెల్లడించే నిజాలు.. ఇప్పటివరకు మన దగ్గర ఉన్న వివరాల్ని క్రాస్ చెక్ చేసుకోవటానికి సాయం చేస్తాయని మాత్రం చెప్పక తప్పదు.ముంబయి మారణహోమంలో రాణా పాత్ర కంటే డేవిడ్ కోల్మన్ హెడ్లీ పాత్రే ఎక్కువ. అయితే.. రాణాను అప్పగించే విషయంలో సానుకూలంగా స్పందించిన అమెరికా.. హెడ్లీ విషయంలో మాత్రం అగ్రరాజ్యం స్పందిచని వైనం తెలిసిందే.



దీనికి కారణం.. హెడ్లీ అనేటోడు అమెరికా మాదకద్రవ్య నియంత్రణ విభాగానికి ఏజెంట్ గా వ్యవహరించాడు. అంతేనా.. ఐఎస్ఐకు.. లష్కరే తోయిబా లాంటి సంస్థలకూ ఏజెంట్ గా పని చేశాడు. అవన్నీ అమెరికా నిఘా వర్గాలకు తెలుసు. అలాంటి కీలకమైన వ్యక్తిని భారత్ కు అప్పగిస్తే.. సమాచారం పెట్టెను తమ చేతులతో భారత్ కు అప్పజెప్పినట్లు అవుతుంది. అందుకే.. కావాలనే హెడ్లీ ఉదంతాన్ని ప్రస్తావించినప్పుడు మౌనంగా ఉంటోంది.ముంబయి మారణకాండ పథక రచన మొదలు అన్ని విషయాలు హెడ్లీకి తెలుసు. అలా అని రాణా తక్కువేం కదు. నిజానికి భారత్ లో తాను సేకరించిన సమస్త సమాచారాన్నీ.. ముంబయికి చెందిన జీపీఎస్ లొకేషన్లను హెడ్లీకి అందించింది ఇప్పుడు తీసుకొచ్చిన రాణానే. ఇతడిచ్చిన సమాచారాన్ని తీసుకొన్న హెడ్లీ పాకిస్తాన్ కు వెళ్లి.. అక్కడి నిఘా సంస్థలతో పని చేసే మేజర్ ఇక్బాల్ కు అందించారు. ఈ విషయాన్ని మన నిఘా వర్గాలు ఇప్పటికే స్పష్టం చేస్తున్నాయి.అంతేకాదు.. ఉగ్రవాదులకు ఐఎస్ఐ ఇచ్చే శిక్షణ ఏమిటో హెడ్లీకి తెలుసు. ముంబయి ఉగ్రదాడికి సంబంధించి వివరాలు అమెరికా భద్రతా సంస్థలకు ముందే తెలిసినా.. మన దేశాన్ని ఎందుకు అప్రమత్తం చేయలేదో ఇప్పటికి మిస్టరీ. ఇలాంటి వేళ.. హెడ్లీని భారత్ కు అప్పజెప్పటం ద్వారా.. లేని వివాదాన్ని నెత్తి మీద వేసుకున్నట్లు అవుతుంది. అందుకే.. అతడ్ని భారత్ కు అప్పగించే విషయంలో అమెరికా అస్సలు స్పందించదన్న విషయం తెలుసు.హెడ్లీ ఎంత డేంజర్ అన్న విషయాన్ని అతడి కేసుల్ని న్యాయస్థానంలో న్యాయమూర్తి హోదాలో కూర్చొని.. అతడికి35 ఏళ్ల జైలుశిక్ష విధించిన జడ్జి ఏమన్నారంటే.. హెడ్లీ ఉగ్రవాదని.. అతడ్ని ప్రజల నుంచి రక్షించటం తన విధిగా చెప్పుకున్నారు. అతడికి మరణశిక్షకు నిజమైన అర్హుడని.. ప్రభుత్వం నుంచి వచ్చిన వినతితో 35ఏళ్ల జైలుశిక్షను విధిస్తున్నట్లుగా ప్రకటించారు. అతడికి వేసే శిక్షలోనే డిస్కౌంట్ అడిగిన అమెరికా అధికారులు.. భారత్ కు అప్పగించే అంశంలో ఎందుకు సానుకూలంగా ఉండే అవకాశాలు చాలా తక్కువని చెప్పక తప్పదు.

# పవర్ మహిమ పళని సారథ్యంలో పని చేస్తామన్న షా

**అమరావతి :**ఏ మాటకు ఆ మాటే చెప్పాలి. దేశాన్ని కనుసైగతో శాసించే సత్తా ఉన్నప్పటికి.. అవసరమైన వేళ.. మెట్టు దిగటానికి అస్సలు సందేహించని తత్త్వం మోడీషాలలో కనిపిస్తూ ఉంటుంది. అవసరానికి తగ్గట్లు ఎంత అహాన్ని అయినా ప్రదర్శించే ఈ ద్వయం.. సమయం.. సందర్భానికి తగినట్లుగా తగ్గేందుకు సైతం వెనుకాడరు. అమిత్ షా లాంటి వ్యక్తి నోటి నుంచి ఒక ప్రాంతీయ పార్టీ నాయకుడి సారథ్యంలో పని చేస్తామన్న మాట అనటమా? అంటే.. అనేస్తారు. ఎందుకు అనరు. ఎంతకూ కొరుకుడుపడని దక్షిణాదిని వశం చేసుకోవటానికి ఆ మాత్రం తగ్గితే తప్పేముంది చెప్పండి?సౌత్ మీద ఫోకస్ చేసిన కమలనాథులు.. ఒక పట్టాన



కొరుకుడుపడకుండా.. తరచూ కంట్లో నలకలా ఉండే తమిళనాడును వశం చేసుకోవటానికి నాలుగు అడుగులు తగ్గేందుకు సిద్ధమయ్యారు అమిత్ షా. కూటమి కలయికతో ఏపీలో అధికారపక్షంగా అవతరించిన బీజేపీ.. ఇప్పుడు తమిళనాడు మీద ఫోకస్ చేసింది. ఏపీలో ఏ వ్యూహంతో అయితే ముందుకు వెళ్లారో.. అదే వ్యూహాన్ని తమిళనాడులోనూ అమలు చేయాలని భావిస్తోంది. నిన్నటి వరకు ఒంటరిగా పోటీ చేసేందుకు మొగ్గు చూపిన కమలనాథులు.. త్రిభాషా ఉద్యమం.. నీట్.. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన లాంటి అంశాల విషయంలో అధికార డీఎంకే కేంద్రంలోని మోడీ సర్కారును ఎంతలా తిప్పలు పెడుతుందో తెలిసిందే.ఈ నేపథ్యంలో ఒంటరిపోరు వదిలి.. తమిళనాడులో ఒకప్పటి అధికారపక్షం.. ఇప్పటి విపక్షం.. తమ పాత మిత్రపక్షమైన అన్నాడీఎంకేతో చేతులు కలిపేందుకు సిద్ధమైంది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజాగా అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తును ఫైనల్ చేసుకుంది. తమ అవసరానికి ఎంతకైనా దిగే అలవాటున్న అమిత్ షా.. అందుకు తగ్గట్లే ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా చెన్నైకు వచ్చి.. అన్నాడీఎంకేతో స్వయంగా చర్చలు జరిపి.. పొత్తు మాటను స్వయంగా ప్రకటించారు.అంతేనా? ఎయిర్ పోర్టు నుంచి నేరుగా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఇంటికి వెళ్లిన అమిత్ షా.. ఈపీఎస్ ఫ్యామిలీతో కలిసి తేనీరు సేవించారు. పళని సూచనకు తగ్గట్లే.. తమిళనాడులో బీజేపీకి కొత్త ఇమేజ్ కట్టబెడుతూ.. అమితమైన దూకుడును ప్రదర్శిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై తన పదవికి రాజీనామా చేయగా.. పెద్దగా పరిచయం లేని తిరునల్వేలి ఎమ్మెల్యే నయి నార్ నాగేంద్రన్ కు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల్ని అప్పగించారు.సౌత్ తమిళనాడులో బలమైన సామాజిక వర్గంగా చెప్పే దేవర్ల వర్గానికి చెందిన నాగేంద్రన్ ను తాజాగా ఎంపిక చేయటం ఆసక్తికరంగా మారింది. 1989లో అన్నాడీఎంకేలో చేరి రాజకీయాల్లోకి వచ్చిన నాగేంద్రన్ 2001లో తిరునల్వేలి నుంచి అన్నాడీఎంకే ఎమ్మెల్యేగా గెలిచారు. జయ మంత్రివర్గంలోనూ చోటు దక్కించుకున్నారు. 2017లో ఆ పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆయన బీజేపీలో చేరారు. ఇక.. తాజా పొత్తు ప్రకటన వెనుక కర్త.. కర్మ.. క్రియ మొత్తం తుగ్లక్ సంపాదకులు.. ఆర్ఎస్ఎస్ క్రియాశీల నాయకుడిగా పేరొందిన ప్రముఖ ఆడిటర్ గురుమూర్తితో భేటీ అయ్యాకే తాజా నిర్ణయాన్ని తీసుకున్నారు.షెడ్యూల్ ప్రకారం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు గురుమూర్తితో అమిత్ షా భేటీ ఉంది. అందుకు భిన్నంగా ఉదయం 10 గంటలకే గురుమూర్తి ఇంటికి వెళ్లిన అమిత్ షా.. ఆయనతో చర్చలు జరిపారు. అన్నాడీఎంకేతో చర్చలు ఆలస్యం చేయొద్దని.. వెంటనే కూటమి ప్రకటన చేయాలని సూచన చేశారు. దీనికి ప్రతిగా పళనిస్వామితో గంట పాటు చర్చలు జరిపి.. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి పొత్తుపై ప్రకటన చేయటం గమనార్హం.ఈ సందర్భంగా అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమంటూనే.. పళనిస్వామి సారథ్యంలో తాము పని చేస్తామని చెప్పటం ద్వారా.. ఆయనకు తామిచ్చే ప్రాధాన్యత ఎంతన్న విషయాన్ని చెప్పేశారు. అంతేకాదు.. తమ కూటమి చేతికి అధికారం దక్కితే.. ముఖ్యమంత్రి పదవి పళనిస్వామిదేనని చెప్పేయటం ద్వారా.. అనవసరమైన కన్ఫ్యూజన్ కు తెర దించారని చెప్పాలి. ఈ కలయికపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. అన్నాడీఎంకేతో బీజేపీ చేతలు కలపటం ఆహ్వానించదగ్గ పరిణామంగా పేర్కొనటం గమనార్హం. ఏమైనా.. తమిళ రాజకీయాల్లో కొత్త తీశారని చెప్పాలి.

# వీడిన పాస్టర్ ప్రవీణ్ మృతి మిస్టరీ
## పోలీసుల సంచలన ప్రకటన

**రాజమండ్రి:**తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం రేపిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై మిస్టరీ వీడిపోయింది. తెలంగాణలోని హైదరాబాద్ నుంచి బయలుదేరి ఏపీకి వస్తూ రాజమండ్రికి సమీపంలో రోడ్డు పక్కన విగతజీవిగా తేలిన పాస్టర్ ప్రవీణ్ మృతిని తొలుత రోడ్డు ప్రమాదంగా గుర్తించారు. అయితే కుటు ంబ సభ్యుల అనుమానాలతో ఆ తర్వాత దీన్ని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో క్రైస్తవ సంఘాలు కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ నిరసన ర్యాలీలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఈ కేసులో దర్యాప్తు పూర్తి చేసి వివరాలు ప్రకటించారు.పాస్టర్ ప్రవీణ్ మృతిపై రాజమండ్రిలో ఇవాళ ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టి వివరాలు వెల్లడించంచారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టామని, ఆయన దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారని గుర్తించినట్లు తెలిపారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టామన్నారు. ప్రవీణ్ కు సంబంధించి పలుచోట్ల సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించినట్లు ఆయన తెలిపారు.ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదని ఐజీ అశోక్ తెలిపారు. పోలీసుల దర్యాప్తుపై



నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబసభ్యులు చెప్పారన్నారు. సోషల్ మీడియాలో మాట్లాడినవారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదన్నారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే అని తేల్చేశారు. దారిలో హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం షాపులకు వెళ్లారన్నారు.దారిలో ప్రవీణ్ కు మూడుసార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని ఆయన వెల్లడించారు. జగ్గయ్యపేట వద్ద ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పిందన్నారు. కీసర టోల్ ప్లాజా వద్ద అదుపు తప్పి ప్రవీణ్ కింద పడిపోయారన్నారు. కీసర వద్ద ప్రవీణ్ కు సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారని తెలిపారు. గుంటుపల్లి దగ్గర పాస్టర్ ప్రవీణ్ కాసేపు ఆగారని, బంకులోకి వచ్చేటప్పటికే బండిపై నుంచి లగేజ్ పక్కకు ఒరిగిపోయిందన్నారు.విజయవాడ రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ కండిషన్ ను ఆటోడ్రైవర్ చూశారని, ట్రాఫిక్ ఎస్ఐ సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారని తెలిపారు. కండిషన్ బాగాలేదు, వెళ్లవద్దని చెప్పినా ప్రవీణ్ ముందుకె ళ్లారన్నారు. హెడ్ లైట్ పగిలిపోవడంతో రైట్ సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారన్నారు. ఏలూరులో మూడోసారి పాస్టర్ ప్రవీణ్ మద్యం కొనుగోలు చేశారన్నారు. మద్యం షాపునకు వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయిం దన్నారు. కొంతమూరు పైవంతెనపై కూడా పాస్టర్ ప్రవీణ్ వేగంగా వెళ్లారని, ప్రమాదస్థలంలో ప్రవీణ్ బుల్లెట్ రోడ్డు పక్కకు దూసుకుపోయిందని పోలీసులు తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ బుల్లెట్ ను ఏ వాహనం కూడా ఢీకొనలేదన్నారు. పాస్టర్ ప్రవీణ్ బుల్లెట్ కు, పక్కన వెళ్తున్న కారుకు గ్యాప్ చాలా ఉందన్నారు.

# రైల్వే తత్కాల్ టైమింగ్స్‌లో మార్పు.. రైల్వే శాఖ క్లారిటీ


**హైదరాబాద్ :**భారతీయ రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్ సమయాల్లో మార్పులు జరిగాయంటూ సోషల్ మీడియాలో నిన్నటి నుండి ఓ ఫోటో విస్తృతంగా వ్యాపించింది. ఏప్రిల్ 15 నుండి కొత్త తత్కాల్ సమయాలు అమల్లోకి వస్తాయని ఆ వార్తల్లో పేర్కొన్నారు. అయితే, ఇది నకిలీ వార్త అని భారతీయ రైల్వే శాఖ, కేంద్ర ప్రభుత్వం ధృవీకరించాయి. ఈ తప్పుడు వార్తలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశాయి.

ఒక అధికారిక ప్రకటనలో.. “నకిలీ వార్త హెచ్చరిక: ఏప్రిల్ 15 నుండి తత్కాల్ బుకింగ్ సమయాలు మారుతాయని సోషల్ మీడియాలో ఒక ఫోటో విస్తృతంగా వైరల్ అవుతోంది. ఈ వాదన నకిలీది. లేదా నాన్-తరగతుల కోసం తత్కాల్ లేదా ప్రీమియం తత్కాల్ బుకింగ్‌లో ప్రస్తుతం అలాంటి మార్పులు ప్రతిపాదించబడలేదు. ఏజెంట్ల కోసం అనుమతించబడిన బుకింగ్ సమయాలు కూడా మారవు” అని తెలిపింది.ప్రస్తుతానికి తత్కాల్ లేదా ప్రీమియం తత్కాల్ బుకింగ్‌లలో సమయాల్లో ఎటువంటి మార్పులు ప్రతిపాదించబడలేదని ధృవీకరించారు. ఏజెంట్ల కోసం అనుమతించబడిన బుకింగ్ సమయాలు కూడా మారవని



స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నకిలీ వార్త లో, తరగతి తత్కాల్ బుకింగ్ సమయాలు ఉదయం 10 గంటల నుండి 11 గంటలకు, నాన్- తరగతి తత్కాల్ బుకింగ్ సమయాలు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలకు మారుతాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పష్టతతో, ప్రజలు ఇప్పుడు సాధారణ సమయాల ప్రకారం వారి తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. ఎటువంటి నకిలీ వార్తలను నమ్మాల్సిన అవసరం లేదు.

# చేగుంటలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**చేగుంట,ఏప్రిల్ 12,**
చేగుంట మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చేగుంట పంచముఖ హనుమాన్ దేవాలయం నుండి బస్టాండ్ వరకు గాంధీ చౌరస్తా నుండి మెదక్ చౌరస్తా వరకు గ్రామంలోని వివిధ పురవీధుల గుండా హనుమాన్ విగ్రహ ఊరేగింపు శోభయాత్ర నిర్వహించారు.ఈ శోభాయాత్రలో చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు,

# కింద పడి..తల కి గాయమై



**పాపన్నపేట,ఏప్రిల్,12,** చికిత్స పొందుతూ ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి లోని చీకోడ్ గ్రామంలో శనివారం వెలుగు లోకి వచ్చింది.స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.గ్రామానికి చెందిన గడ్డం పెంటారెడ్డి(72)వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు.రోజు మాదిరి గానే ఈ నెల 3 న ఇంట్లో మంచంపై నిద్రించాడు.అర్ధరాత్రి సమయంలో మంచంపై నుండి కింద పడడంతో తలకి గాయమైంది.కుటుంబీకులు గమనించి స్థానికంగా వైద్యం చేయించారు.ఈ నెల 11న చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి,అక్కడి నుండి గాంధీ ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.మృతుడి భార్య భారతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

# పల్లకీలో వనదుర్గమ్మ..దయచుడమ్మా





**పాపన్నపేట,ఏప్రిల్, 12**
పౌర్ణమి పురస్కరించుకొని మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థానంలో శనివారం విశేష పూజలు జరిగాయి.సాయంకాల వేళ వివిధ రకాల పూలతో పల్లకీ ని సుందరంగా అలంకరించి దుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని అందులో ప్రతిష్టించారు.ఆలయ రాజగోపురం,శివాలయం ముందు నుండి ఈ పల్లకీ సేవా కన్నుల పండువగా సాగింది.అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ మాత కు ప్రత్యేక పూజలు చేశారు.దయచుడమ్మా..వనదుర్గమ్మా తల్లి అని భక్తులు వేడుకున్నారు.ఇందులో భాగంగా ఆలయ సిబ్బంది శ్రీనివాస్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వడియారం గ్రామ పారిశుద్ధ్య కార్మికుల భిక్షాటన



**చేగుంట,ఏప్రిల్,12 :** చేగుంట మండలం వడియారం గ్రామంలో గత రెండు రోజులుగా సఫాయి కార్మికులు విధుల్లోకి వెళ్లకుండా గాంధీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు బిక్షాటన చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా తమకు వేతనాలు రాక కుటుంబం గడవలేకపోతుందని, ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు, జీతాలు రాకపోవడంతో వీధుల్లోకి రాకపోతే సంబంధిత పంచాయతీ కార్యదర్శి తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని జీతం లేకుండా ఎలా పనిచేస్తామని వారు ఆవేద వ్యక్తం చేశారు. వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా గ్రామంలో సఫాయి కార్మికులు విధుల్లోకి రాకపోవడంతో చెత్తాచెదారం గ్రామంలో పేరుకుపోయిందని ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి వేతనాలు చెల్లించే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు బండారి పెద్దరాములు, బండారి కృష్ణ, దాసంచంద్రం, వెల్దుర్తి ఎల్లం, రవి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఒక యువకుడి గల్లంత కేసు కాదు ఒక కుటుంబం ఆశల గల్లంతు అన్న జిల్లా ఎస్పీ ఆ కుటుంబంలో చిరునవ్వు చిగురించాయి శభాష్ పోలీస్ సిబ్బంది





**మెదక్ ఏప్రిల్ 12 :**
11 సంవత్సరాల మిస్టరీకి తెర కొనమినేని తేజ సాయి కేసు ఇతను 2014లో కనిపించకుండా పోయిన తేజ సాయి కేసు తాజాగా తిరిగి పెరుగులోకి వచ్చింది 11 సంవత్సరాల పాటు నిశ్శబ్దంగా ఉన్న ఈ కేసు ఇటీవలే తేజ సాయి తల్లిదండ్రులు చేసిన రాతపూర్వక ఫిర్యాదుతో మళ్లీ విచారణకు వచ్చింది మెదక్ జిల్లా పోలీసులు సాంకేతిక సహకారంతో కీలక ఆధారాలను వెలికితీయడంతో విజయవంతమయ్యారు
ఈ కేసు ఫిర్యాదు తేదీ 3/4/25 నాడు సాయంత్రం 6 గంటలకు కేసు నమోదు క్రైమ్ నెంబర్ 71 /2025 మ్యాన్ మిస్సింగ్ కేసుగా నమోదు చేసి సెప్టెంబర్ 7/2014 మిస్సింగ్ అయినట్టు వ్యక్తి పేరు కొనమనేని తేజ సాయి అప్పటి వయసు 19 సంవత్సరాలు చివరిసారిగా కనిపించిన స్థలం డి ఆర్ కె ఇంజనీరింగ్ కళాశాల వైపు వెళ్లే మార్గం వారి తండ్రి పేరు శ్రీనివాసరావు



వ్యవసాయదారుడు తల్లి శారద సోదరి బిందు మాధవిఉన్నారు విచారణలో కీలకమైన అంశాలను పరిశీలిన 2014లో తేజ సాయి చదువుతున్న డిఆర్ కె ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది మరియు పాత విద్యార్థుల సమాచారం సేకరణ ప్రాంతీయ విచారణ లక్ష్మీ నగర్ గ్రామ పరిసర ప్రాంతాల్లో వ్యక్తిగత ఇంటర్వ్యూలు సాంకేతిక సమాచారం డేటా బేస్ ట్రేసింగ్ ఇతర ఆధునిక సాధనాల ద్వారా ఆధారాలు వెలికి తీసి తేజ సాయి బెంగుళూరు నందు ఉన్నట్లు గుర్తించి పోలీసు వారు అక్కడికి వెళ్లి అతనిని గుర్తించి ఇక్కడికి తీసుకొని రావడం జరిగింది
ఈ కేసు కేవలం ఒక యువకుడి గల్లంతు కేసు కాదు ఇది ఒక కుటుంబ ఆశ ఆశల కథ తేజ సాయి తల్లిదండ్రులు 11 సంవత్సరాలుగా తమ కుమారుడి కోసం నిరంతరంగా ఎదురుచూస్తున్నారు ఇప్పుడు మెదక్ జిల్లా పోలీసులు చూపుతున్న చొరవ సమర్థత సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఈ కుటుంబానికి కొత్త ఆశలు చిగురించాయి ఈ కేసులో డిప్యూటీ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ ప్రసన్న కుమార్ పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో పునర్ విచారణ వచ్చి విజయవంతంగా పరిష్కరించారు ఈ మిస్టరీ నీ విప్పడంలో కీలకపాత్ర పోషించినందుకు జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి వారిని అభినందించారు

## అనధికారకంగా ఉద్యోగులు విధులకు గైరాజర్ అయితే కఠిన చర్యలు తప్పవని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు.



**మెదక్ టౌన్ ఏప్రిల్ 12**
మెదక్ గోల్కొండ వీధి బస్తీ దావకాన విధులకు గైరాజరైన ఉద్యోగులను సస్పెండ్ చేసిన కలెక్టర్మెదక్ గోల్కొండ వీధిలో బస్తీ దావకాన ఆయుష్మాన్ భవ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కలెక్టర్ పరిశీలన చేయనప్పుడు ఆసుపత్రి తాళం వేసి ఉండటం, చుట్టుపక్కల ప్రజలను ఆస్పత్రి పనితీరుపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు . విధుల్లో ఉండాల్సినమెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, సపోర్టింగ్ స్టాఫ్ న విధులకు రాకుండా ఆసుపత్రికి తాళం వేసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి చరవాణి ద్వారా ఆదేశాలు జారీ చేశారు విధులకు హాజరు కాని ఈ ముగ్గురు వైద్య ,సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధులను క్రమశిక్షణగా నిర్వహించాలని, అప్పుడే తమ వృత్తి ధర్మానికి న్యాయం చేసిన వారు అవుతామని ప్రజలు నమ్మకాన్ని చూరగుంటామని, అన్నారు.
క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ఆసుపత్రులను ఆకస్మికంగా సందర్శించడం జరుగుతుందని
వైద్య సిబ్బంది తమ విధి నిర్వహణను చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ గోల్కొండ వీధి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల పరిశీలన

### రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా రామాయంపేట మండలం** కాట్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి సెంటర్ తనిఖీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ఉపాధి హామీ పథకం పనులు చేసేందుకు మంచి సీజన్ అని పెద్ద ఎత్తున లేబర్ ను మొబలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన అడవిలోకి వెళ్లి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు చేస్తున్న ట్రాంచ్ పనులను పరిశీలించారు.అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితోహాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు.ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్ ను మొబలైజ్ చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు.ఈ మూడు నెలలు అత్యంత కీలకమని చెప్పారు.ఈ మేరకు అధికారులు స్పందిస్తూ.. పర్వతాపూర్ గ్రామంలో 160



మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. 5 మీటర్స్ పొడవు, 1 మీటర్ వెడల్పు , 0.5 మీటర్ లోతు పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు.అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ ను
అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు.కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. స్వయంగ అక్కడ తీసిన %తీవఅష్ట్ర% ల కొలతలు టేప్ తో కొలచి సంతృప్తి వ్యక్తం చేశారు. వేజ్ పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలని అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు.కాట్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు, అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు, అంగన్వాడి సెంటర్లో చిన్నారుల మేధస్సును పాటలు పద్యాల రూపంలో పరీక్షించి అంగన్వాడీ పనితీరు పట్ల ఆదర్శంగా ఉందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాజుద్దీన్, పంచాయతీ సెక్రెటరీ వరలక్ష్మి, ఏపీవో శంకరయ్య, టెక్ని టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు డ్రగ్స్ నిర్మూలలో బాగంగా అవగాహన పోస్టర్ ను జిల్లా ఎస్పి శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.





**మెదక్ ఏప్రిల్ 12 :**
డ్రగ్స్ నిర్మూల అందరి సామాజిక బాధ్యత.డ్రగ్స్ మత్తుతో జీవితం నాశనం అవుతుంది.డ్రగ్స్ వినియోగించిన, రవాణా చేసిన శిక్షలు తప్పవు.జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది. డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి అని అన్నారు, పోలీసు శాఖ డ్రగ్స్ నిర్మూలనలో పని చేస్తుంది, పౌరులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలి అని అన్నారు. యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి, డ్రగ్స్ నిర్మూలన కోసం బాధ్యతగా ఉండాలి అని కోరారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుంది, మంచి భవిష్యత్తును కోల్పోతారు అని అన్నారు. సమాజంలో చెడ్డపేరు వస్తుంది అని అన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు, ఇది మన దేశ యువ శక్తిని నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము, వీరిలో మార్పునకు కృషి చేస్తాము అని అన్నారు. మన సమాజంలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పీ ప్రసన్న కుమార్ మరియు మెదక్ రూరల్ సిఐ రాజశేకర్ రెడ్డి గారు మరియు పాపన్నపేట్ ఎసై శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిలో అనుమానాల్లేవు

### అతను ప్రమాదంలోనే మరణించాడు
### ప్రయాణం మధ్యలో తరచూ మద్యం సేవించాడు
### వివరాలు వెల్లడించిన ఐజి అశోక్ కుమార్

**రాజమండ్రి,ఏప్రిల్12:** పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టి అసలు విషయాలు గుర్తించామని, అతను కేవలం రోడ్డు ప్రమాదంలోనే మరణించాడని నిర్ధారణ అయ్యిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని వివరించారు. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. పాస్టర్ పగడాల ప్రవీణ్ కేసుపై ఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నర్సింహ కిషోర్‌లు శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఐజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పాస్టర్ పగడాల ప్రవీణ్ గతనెల 24వ తేదీన మృతిచెందారని అన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ కేసు దర్యాప్తు చేశామని చెప్పారు. 26వ తేదీన డాక్టర్లు పోస్టుమార్టం చేశారని అన్నారు. హైదరాబాద్ ఫోరెనిక్స్ ల్యాబోరేటరీకి పంపామని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ హైదరాబాద్ నుంచి బయలుదేరి రాజమండ్రి వచ్చే వరకు సీసీ పుటేజ్ సేకరించామని అన్నారు. ఆయన ఫోన్‌లో మాట్లాడిన వారందరినీ విచారణ చేశామన్నారు. ప్రవీణ్ ఫోన్ పే చేసిన వివరాలు సేకరించామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులను విచారణ చేశామని తెలిపారు. ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తుమ్మల గుంటలో ఘనంగా పౌర్ణమి గరుడ సేవ

**- వాహన సేవలో పాల్గొన్న చెవిరెడ్డి దంపతులు**

**- చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు**



**తుమ్మలగుంట:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారు గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి నెలా వచ్చే పౌర్ణమి రోజున తిరుమల తరహాలో గరుడ వాహన సేవను నిర్వహించడం ఆనవాయితీ. ఆ మేరకు శనివారం రాత్రి పౌర్ణమి గడియల్లో శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వారు మలయప్ప స్వామి అలంకరణలో గరుడుని పై కొలువుదీరి భక్తులకు అభయ ప్రదానం చేశారు. పౌర్ణమి గరుడ సేవ తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తుమ్మల గుంట కు తరలివచ్చారు. ఆలయం వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు, ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు గరుడ వాహన సేవలో పాల్గొన్నారు. గరుడ వాహన దారుడైన శ్రీనివాసుని దర్శనార్థం చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తులు గోవిందనామ స్మరణలు, కర్పూర హారతులతో మొక్కులు తీర్చుకున్నారు.

# ఫీజులు ఇవ్వకుండా విద్యార్థుల్ని ఉన్నత విద్యకి దూరం చేస్తున్నకూటమి సర్కారు

**చెంగల్ రెడ్డి వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గం**



**(చంద్రగిరి )ఏప్రిల్ 12** ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబీఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిల్ని కూటమి సర్కారు చెల్లించని కారణంగా ఉన్నత విద్యార్థులు పై చదువులకి దూరమవుతున్నారని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం చంద్రగిరి నియోజకవర్గ అధ్యక్షులు చెంగల్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వ పది నెలల పాలనా కాలంలో విద్యార్థులకు ఫీజులు రాక ఉన్నత విద్య కి దూరం అవుతున్నారని మండి పడ్డారు. గత బకాయిలు 3,900 కోట్ల రూపాయిలకు ప్రభుత్వం కేవలం 1300 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. అది కూడా మాజీ సీయం జగన్ మోహన్ రెడ్డి యువత పోరు కి పిలుపునిచ్చి రాష్ట్ర వ్యాపితంగా ఉద్యమించిన తర్వాతే విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం లో 3,900 కోట్ల రూపాయలు చెల్లించాలన్నారు. కానీ కేవలం బడ్జెట్ లో 2500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసారని తెలిపారు. పరీక్ష ఫీజుల కోసం కోర్సు ఫీజు మొత్తం చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నా కానీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. విద్యార్థుల్ని కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతుంటే విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. గత జగన్ హయం లో ప్రతీ క్వార్టర్ ఫీజు ఏ నెలలో ఇస్తున్నారో స్పష్టంగా పత్రికల్లో ప్రకటనలిచ్చి మరీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేసారని పేర్కొన్నారు. కూటమి పాలనలో కళాశాల ఖాతాల్లోకి మంజూరు చేస్తామని తెలిపి ఇవ్వడం లేదని దుయ్య బట్టారు. సెమిస్టర్ వారీగా ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు విద్యార్థుల్ని ఒత్తిడి చేస్తుంటే వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల్ని విద్యకి దూరం చేసే కూటమి చర్యలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల ఫీజు బకాయిల్ని తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల కోసం విద్యార్థుల్ని వేధించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

# సర్వసభ్య సమావేశం రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సహాయ సహకారంతో డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన సదస్సు



**కుందుర్పి ఏప్రిల్ 12** కుందుర్పి మండలం కెంచంపల్లి గ్రామంలో రైతులకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా డ్రిప్ పంపిణీ చేయడానికి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి 75 మంది రైతులకు కూరగాయల డ్రిప్పు, మామిడి, ఒక్క చెట్లకు డ్రిప్ ఇస్తున్నారు ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలియజేశారు

# బిజెపి కి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...**

**కరీంనగర్ :** భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం , 44 ఏళ్ల కఠోర శ్రమ , పోరాటం, త్యాగాల తో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి , ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ లో గావ్ చలో / బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో , జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రెవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయారన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని, సొంత జిల్లా మహబూబ్ నగర్ లో పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కూడా బిజెపి కైవసం చేసుకుందనే విషయాలు మరిచిపోయి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని . విమర్శించారు . 2 కేంద్ర మంత్రులు, 8ఎంపీలు , 8 ఎమ్మెల్యేలు , ముగ్గురు ఎమ్మెల్సీల బలంతో సత్తా చాటి చెప్పే విధంగా, ప్రజా ఆశీస్సులతో అన్నింట విజయం సాధించే దిశలో అడుగులు వేస్తున్న బిజెపిని, అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతు, పగటి కలలుకంటున్నారని ఘాటుగా విమర్శించారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేని దుస్థితికి వచ్చిందని, కమలం శక్తి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందన్నారు. బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని , ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయవద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అలుగునూరు 133 ,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా విశ్వాసం, పార్టీ సిద్ధాంతంతోనే బిజెపి దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించింది

**దేశ హితం కోసం పుట్టిన ఏకైక పార్టీ బిజెపి...**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..**




**హుజరాబాద్ :** దేశ హితం కోసం పుట్టిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని , పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం , బిజెపి పట్ల ప్రజలకున్న విశ్వాసం , నమ్మకంతోనే 44 ఏళ్లలో దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు . భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ గావ్ చలో అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజునబిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని ఇప్పల నర్సింగాపూర్ గ్రామంలో గావ్ చలో బస్తీ చలో ప్రోగ్రాం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపిని అడుగుపెట్టనీయమని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఈ సందర్భంగా ఫైర్ అయ్యారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపిని సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకిస్తూ, బ్రిటిష్ వాళ్ళ కంటే బిజెపి ప్రమాదకరమని వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. దేశాన్ని దోచుకున్న బ్రిటిష్ వాళ్లు సీఎం రేవంత్ రెడ్డికి గొప్పవాళ్లుగా కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని స్థాపించిన బ్రిటిష్ వాళ్లపై సీఎం రేవంత్ రెడ్డికి మమకారం ఎక్కువై వారిని కీర్తించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇలాగే గతంలో బిజెపి గురించి హేళనగా మాట్లాడిన కెసిఆర్ కు బిజెపి శక్తి ఏంటో తెలిసి వచ్చి ఆయన ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. బిజెపి తెలంగాణలోని ప్రతి గడపగడపకు చేరుకొని , ప్రజల గుండెల్లో నిలిచిందనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుంచుకొని మాట్లాడితే మంచిదన్నారు. అహంకారంతో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 16 నెలల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు విసుగు వచ్చిందని , భవిష్యత్తులో ఇక తెలంగాణలో కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయద్దనే కృత నిశ్చయానికి ప్రజలు వచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పుకుంటూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఏకాత్మత మానవతావాదం , అంత్యోదయ భావనతో ప్రేరణ పొందిన బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లోని సంకీర్ణ ప్రభుత్వాలతో కలిసి అంత్యోదయ మార్గంలో నిరంతరం ముందు కొనసాగుతుందన్నారు. చిట్ట చివరి పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అంత్యోదయ విధానం తో ఏకత్మత మానవతావాదం ఆచరణగా , జాతీయ వాదమే సిద్ధాంతంగా కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి యే అన్నారు. 44 ఏళ్ల కటోర శ్రమ , పోరాటం త్యాగాలతో పార్టీ స్థాయికి ఎదిగిందని, ఈ స్థాయికి పార్టీని తీసుకురావడానికి ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, వారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ ధ్యేయంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఎంతో విశ్వాసం ఉందని, అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఆరు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలతో కలిపి (ఎన్ డి ఏ) ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రోగ్రాంలో భాగంగాదేవాలయ సందర్శన, దేవాలయ స్వచ్ఛత, రచ్చబండ కార్యక్రమం, నర్సింగాపూర్ వీధుల గుండా బైక్ ర్యాలీ,అంగన్వాడీ సందర్శన, ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయినా కర సేవకుల సన్మానం,బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, పట్టణ ఉపాధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జ్ యాళ్ల సంజీవరెడ్డి మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి ఇప్పల నర్సింగాపూర్ 61,62,63 బూత్ అధ్యక్షులు పల్లె వీరయ్య, యాళ్ల లీల,బొడ్డు మహేష్, కార్యక్రమం కోఆర్డినేటర్లు గంగిశెట్టి ప్రభాకర్ పోతుల సంజీవ్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు,పడారి కొమురయ్య,సబ్బని రమేష్,యాంసాని శశిధర్,నరాల రాజశేఖర్,తిప్పబత్తిని రాజు, గుర్రం సంతోష్ కోలిపాక వెంకటేష్,గూడూరి రాం రెడ్డి,గూడూరి మల్ల రెడ్డి,యాళ్ల కొండల్ రెడ్డి ,పడారి కొమురయ్య, వేముల హృతిక్ , బోరుగాల అజయ్ ,యాళ్ల రాజిరెడ్డి ,గాజ తిరుపతి ,పిల్లి రాజు ,మార్క మొగిలి ,బొల్లావేణి మల్లయ్య ,కంప రాజు ,పిల్లి చంద్రమొగిలి,డోరి ఐలయ్య , పడారి అనిల్ ,గోస్కుల శ్రీనివాస్ ,గోస్కుల అజయ్ ,గోవిందుల అజయ్ , గోవిందుల రంజిత్ ,యాళ్ల రాజు ,పరకాల రాజు గుంపుల కిరణ్ ,పరకాల అఖిల్ ,తొర్రి మమతా .అరే శిరీష ,పామిండ్ల మాళవిక , గాజ సరిత , క్యాసవెంకటేష్ తాళ్లపల్లి దేవేంద్ర ఆవుల సదయ్య సబ్బని మాధవి మాటూరి స్వర్ణలత గంధం అనిల్ తాళ్లపల్లి హరీష్ అనిశెట్టి సాంబశివ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో బీటెక్ తో పాటు మైనర్ డిగ్రీ

**- 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఆరంభం**

**- వెల్లడించిన డీన్ / డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి**





**పటాన్ చెరు :**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి కోర్ బి.టెక్ తో పాటు మైనర్ డిగ్రీలను ప్రారంభిం చనున్నట్టు గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల వెల్లడిం చారు. తొలి ఏడాది బి.టెక్ విద్యార్థులతో శనివారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శాస్త్రి మాట్లాడుతూ... తాము చేస్తున్న ఈ ప్రయత్నం విద్యార్థులను బహుళ విభాగ నైపుణ్యంతో పాటు మెరుగైన కెరీర్ అవకాశాలను పొందడానికి వీలుకల్పిస్తుందన్నారు. సాంకేతిక విద్య పరివర్తన శక్తిని నమ్ముతూ, ఈ చొరవ ద్వారా ఆవిష్కరణలను నడిపించడం, ప్రపంచ సవాళ్లను పరిష్కరించడం, సృజనాత్మకతను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన చెప్పారు. ఈ మైనర్ డిగ్రీలు కోర్ ఇంజనీరింగ్ విభాగాలను పూర్తి చేయడానికి, విద్యార్థులకు వారి విద్యా, వృత్తిపరమైన పరిధులను విస్తృతం చేసే అదనపు నైపుణ్యాలను అందించడానికి రూపొందించినట్టు ప్రొఫెసర్ శాస్త్రి స్పష్టీకరించారు. మైనర్ డిగ్రీలను ఎంచుకునే విద్యార్థులు ప్రామాణిక 160-క్రెడిట్ పాఠ్యాంశాల పైన అదనంగా 20 క్రెడిట్లను పూర్తి చేయాలని డీన్ నొక్కి చెప్పారు. మైనర్ డిగ్రీలను ఎంచుకున్న వారు మూడు %-% ఏడు సెమిస్టర్ల మధ్య ఐదు అదనపు సబ్జెక్టులను (ఒక్కొక్కటి నాలుగు క్రెడిట్లు) అభ్యసించాలని, విద్యార్థులు రోజుకు ఒక గంట అదనంగా కేటాయించాల్సి ఉంటుందన్నారు. మేజర్, మైనర్ డిగ్రీ రెండింటిలోనూ పట్టభద్రులైన విద్యార్థులు ఉన్నత విద్య అడ్మిషన్లు, క్యాంపస్ రిక్రూట్ మెంట్లలో ప్రత్యేక ఆధిక్యాన్ని కలిగి ఉంటారని ప్రొఫెసర్ శాస్త్రి స్పష్టీకరించారు. మైనర్ డిగ్రీ ఎనిమిది ప్రత్యేక విభాగాలలో అందుబాటులో ఉంటుందని, అవి ఏరోస్పేస్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, రోబోటిక్స్ అండ్ ఏఐ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ), ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ). ప్రతి విభాగం క్రాస్-డిసిప్లినరీ జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రాథమిక కోర్సులను అందిస్తుందని చెప్పారు. మైనర్ డిగ్రీని అభ్యసించడం విద్యార్థి సీజీపీఏ లేదా విద్యా స్థితిని ప్రభావితం చేయదని ఓ ప్రశ్నకు డాక్టర్ శాస్త్రి బదులిచ్చారు. ఎందుకంటే, ఇది బహుముఖ ప్రజ్ఞ, కెరీర్ సంసిద్ధతను పెంపొందించే లక్ష్యంతో రూపొందించిన ఒక ఐచ్ఛిక (ఆప్షనల్) కార్యక్రమని ఆయన స్పష్టీకరించారు. తొలుత, బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ శాస్త్రిని స్వాగతించడంతో ఈ అవగాహనా కార్యక్రమం ఆరంభమైంది. అక్రిడిటేషన్, ఐక్యూఈఎస్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.మంజునాథాచారి, ఇతర అధ్యాపకులు, తొలి ఏడాది బీటెక్ విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డైనమిక్ గ్లోబల్ వర్క్ ఫోర్స్ డిమాండ్లను తీర్చడానికి సిద్ధంగా ఉన్న మంచి ఇంజనీర్లుగా అభివృద్ధి చెందడానికి విద్యార్థులకు అవకాశాలను అందించడం ద్వారా గీతం విద్యానైపుణ్యం, ఆవిష్కరణలకు తన నిబద్ధతను కొనసాగిస్తోంది.

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో గల దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విజయోత్సవ ర్యాలీలలో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ ర్యాలీ, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. భగవంతుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకన్న, హనుమాన్ భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడలో సైట్ మ్యూజియం ఏర్పాటు చేయాలి!

**భీమేశ్వరాలయ శిల్పాలను సందర్శించిన ప్రముఖ పురాతత్వశాస్త్రవేత్త డా. ఈమని శివనాగిరెడ్డి బృందం**





**వేములవాడ:** తెలంగాణాలో ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరాలయంలోని 9,10 వ శతబ్దాలకు చెందిన అపురూప జైన, బౌద్ధ, హిందూ శిల్పాలను పదిలపరచాలని, వాటినన్నింటిని శుభ్రపరచి, సైట్ మ్యూజియం ఏర్పాటు చేసి, సందర్శకులకు అందుబాటులో ఉంచాలని ప్రముఖ పురతత్వ నిపుణులు డా. ఈమని శివనాగ్రిరెడ్డి బృందం కోరింది. వేములవాడ భీమేశ్వరాలయం దక్షిణ భాగాన తోట లోని ఓ మూలన జైన, బౌద్ధ, హిందూ శిల్పాలు, సప్త మాతృకలు, దేవీ శిల్పాలు, శివలింగాలను పడవేశారని, అవి ఆలనా పాలనా లేక చెడిపోతున్నాయని డా. శివనాగిరెడ్డి బృందం ఆవేదన వ్యక్తం చేసింది. భీమేశ్వరాలయం ముందు గణపతి విగ్రహం, ఒక శిలా శాసనం కూడా ఉందని, వాటిని పరిశీలించినట్లు ఆయన చెప్పారు. స్థానిక చరిత్రకారులు , వేములవాడ వాస్తవ్యులుసంకేపల్లి నాగేంద్రశర్మ సూచనల మేరకు పురాతన శిల్పాలను సందర్శించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిల్పాలు సుమారు వేయి నుండి పన్నెండు వందల సంవత్సరాల వయస్సు గలవని, అపూరూప శిల్పాలని అన్నారు. భీమేశ్వరాలయాన్ని, కేదారేశ్వరాలయాన్ని ఆయన సందర్శించారు. కేదారేశ్వరాలయం కృంగి పోయి ఉందని, పురావస్తు శాఖ వారు రిపేర్లు చేయాలని ఆయన అన్నారు. అలంపురం జోగులాంబ దేవాలయంలోగుడిలో సైట్ మ్యూజియం ఉందని అన్నారు. వేములవాడ జైన విగ్రహాలలో అయిదింటిని హైదరాబాద్ లోని బిర్లా మ్యూజియానికి తరలించారని నాగేంద్రశర్మ చెప్పారు. వేములవాడ దేవశానానికి సుమారు 15వందల చరిత్ర ఉందని అన్నారు. ఈ బృందంలో ప్రముఖ దేవాలయాల స్థపతి బి. సుధాకర్ సింగ్, నాగేంద్రశర్మలు ఉన్నారు. వేములవాడ దేవాలయం విస్తరణలో భాగంగా ఇక్కడి పురావస్తు అంశాలను భద్రపరచాలని, కాపాడాలని ఆయన కోరారు. భీమేశ్వరాలయం రాష్ట్ర పురావస్తు శాఖ పరిధిలో ఉందని, దేశ ప్రధానిగా పనిచేసిన పివి లాంటి వారు ధర్మకర్తలుగా ఉన్నారని ఈ బృందం గుర్తు చేసింది. వేములవాడ దేవస్థానం, పురావస్తు శాఖ సహకారంతో సైట్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని ఈ బృందం కోరింది. భద్రాచలం, షిరిడీ దేవస్థానాలలో కూడా సైట్ మ్యూజియాలు ఉన్నాయని వీరు తెలిపారు.

# వేములవాడ రాజన్న ఆలయమంతా..కాషాయ మయం





**వేములవాడ:** శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం కాషాయ మయంగా మారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ఆంజనేయ స్వామి మాలదరణ వేసినటువంటి భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ముందుగా ధర్మగుండంలో పవిత్రమైన స్థానాలు ఆచరించి కళ్యాణకట్టలో తల నీలాలను సమర్పించి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దర్శ నానికి వచ్చినటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకు ండా ఆలయ అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. అనంతరం అగ్రహారం మరియుకొండగట్టు ఆంజనేయ స్వామి వారి దర్శనానికి తరలి వెళ్లారు.

# నేడే వేములవాడలో అనువంశిక అర్చకుల సర్వసభ్య సమావేశము!

### అనువంశిక పురోహితులతో అర్చక పోస్టులను భర్తీ చేయాలి! దేవస్థానం విస్తరణ పనులలో, విటిడిప లో భాగస్వామ్యం కల్పించాలి!





**వేములవాడ:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం కు చెందిన 128 మంది అనువంశిక కుటుంబాల అర్చకుల సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు శంకరమఠం సమావేశ మందిరములో నిర్వహిస్తున్నారు. వేములవాడ దేవస్థానాన్ని సుమారు 70 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విస్తరణ చేపడుతున్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గత ఏడాది నవంబర్ 20 వ తేదీన వేములవాడ దేవస్థానానికి స్వయంగా విచ్చేసి విస్తరణ పనులకు శంకుస్థాపనలు చేసి వెళ్లారు. యాదగిరిగుట్ట దేవస్థానాన్ని సుమారు 1200 కోట్ల రూపాయల భారీ బడ్జెట్ తో విస్తరణ పనులను గత ప్రభుత్వము చేపట్టింది. అదే తరహాలో 2015 నుండి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వేములవాడ దేవస్థానంలో వీటీడీఏ ఆధ్వర్యంలో విస్తరణ పనులకు సుమారు నాలుగు వందల కోట్ల రూపాయలతో శ్రీకారం చుట్టారు. ప్రతి ఏడాది బడ్జెట్లో 100 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటించి అభివృద్ధి పనులను కొంతవరకు నిధులు మంజూరు చేసి చేపట్టారు. సుమారు 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 30 ఎకరాల ప్రైవేటు భూములను సేకరించారు. వేములవాడ గుడి చెరువులోని 30 ఎకరాలను దేవస్థానం అభివృద్ధి పనులకు విస్తరణకు వాడటానికి ప్రణాళికలను రూపొందించారు. మూడేళ్ల పాటు కరోనా రావడము, ప్రభుత్వాలు మారడం వల్ల, అరకొర నిధుల కొరత వల్ల వేములవాడ దేవస్థానం విస్తరణ పనులు నిరవధికంగా వాయిదా పడ్డాయి. జూన్ 15 నుండి వేములవాడ భీమేశ్వరాలయాన్ని బాలాలయంగా తీర్చి దిద్దుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రకటించారు. వేములవాడ దేవస్థానంలో అనువంశిక అర్చకత్వం గత 1200 సంవత్సరాల నుండి కొనసాగుతున్నది. వేములవాడ దేవస్థానం శైవాలయమైనందున శృంగేరి పీఠం వారి ఆధీనంలో ఉన్నది. ఇక్కడ సుమారు 40 మంది వరకు స్కేల్డ్ వేతనాలతో అనువంశిక అర్చకులు పనిచేస్తున్నారు. దాదాపు 200 మంది అనువంశిక అర్చకులు పురోహితులుగా స్వచ్ఛందంగా. దేవాలయంలోని ప్రతి రోజూ చతుష్కాల పూజలకు హాజరవుతూ ఇతర దేవస్థానం వారి ముఖ్య కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. 1970-74 ప్రాంతాలలో వేములవాడ దేవస్థానాన్ని విస్తరించినప్పుడు స్థానిక అనువంశిక అర్చక ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకొని, ఆగమ సలహాలను తీసుకొని అభివృద్ధి పనులను పూర్తి చేశారు. పుష్పగిరి పీఠాధిపతులు స్వయంగా విచ్చేసి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారము చుట్టారు.

ప్రస్తుతము వేములవాడ దేవస్థానంలో శృంగేరి పీఠాధిపతుల సలహాలతో విస్తరణ కార్యక్రమాలను చేపడుతున్నారు. శృంగేరి పీఠాధిపతులకు ఇక్కడి అనువంశిక అర్చకుల సమస్యలు, తెలవకపోవడం వలన విస్తరణ కార్యక్రమాల పట్ల స్థానిక అనువంశిక అర్చకులు తమ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానం అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఇక్కడి ప్రజాప్రతినిధులు అనువంశిక అర్చకుల సంఘం ప్రతినిధులతో విస్తరణ పనుల విషయమై ఏమాత్రము చర్చించకుండా విస్తరణ పనులను చేపట్టడానికి ముందుకు రావడం పట్ల వీరు తమ ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి వాస్తవ సమస్యలను శృంగేరి పీఠాధిపతులకు నివేదించడానికి సన్నద్ధం అవుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర రెవెన్యూ ఎండోమెంట్ సెక్రటరీ శ్రీమతి శైలజా రామయ్యర్ ను, స్థానిక ఎంపీ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లను కలిసి తమ సమస్యలను నివేదించాలని విస్తరణ కార్యక్రమాలలో తమను విధిగా భాగస్వామ్యం చేయాలని వీరు గట్టిగా కోరుతున్నారు. దేవస్థానములో ఖాళీలుగా ఉన్న 25 అర్చక పోస్టులను స్థానిక అనువంశిక అర్చక పురోహితులతో భర్తీ చేయాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. 2012 లో దేవస్థానములో అర్చక పోస్టులను అనువంశిక పురోహితులతో భర్తీ చేశారని, అదే తరహాలో భర్తీ చేయాలని, అనువంశిక అర్చకత్వాన్ని ఆంధ్రాలో లాగా పెద్ద దేవాలయాలకు పునరుద్దరించాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ఆనువంశిక అర్చక ట్రస్ట్ అధ్యక్షుడు ప్రతాప రామక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి డా. మామిడిపల్లి రాజన్న, బ్రాహ్మణ సంఘం నాయకులు మామిడిపల్లి వెంకటేశం, మామిడిపల్లి భాస్కర్, మామిడిపల్లి కృష్ణమూర్తి, సంకపల్లి నాగేంద్ర శర్మ, నెమలికొండ ఉమేష్ శర్మ, భీమాశంకర్ శర్మయువజన నాయకుడు పురాణం రాము, మధు మహేష్, మామిడిపల్లి శ్రీకాంత్, తదితరులు ఈ సమావేశానికి ఆనువంశిక అర్చకులు, పురోహితులు,భాగ్యనగర్ బంధువులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

# హన్మాజీపేట నక్క వాగు బ్రిడ్జిపై రాకపోకలు షూరు

**మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు పట్టుదల... ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో బ్రిడ్జి నిర్మాణం పూర్తి హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రాంత ప్రజలు.**



**వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలో నక్క వాగుపై నూతనంగా నిర్మించిన బ్రిడ్జిపై శనివారం వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు పట్టుదలతో అప్పుడు ఉన్నటువంటి స్థానిక మాజీ సర్పంచ్ జంకె విజయ శ్రీనివాస్ రెడ్డి ప్రోద్బలంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ప్రోసిడింగ్ మంజూరు చేయించగా, గత సంవత్సరం బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిం చారు. ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేసి నేడు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం బ్రిడ్జి ఇరువైపులా మట్టి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతూన్నాయి. దీంతో వాహనాల రాకపోకలను బ్రిడ్జిపై నుంచి వెళ్లేందుకు అనుమతి ఒచడంతో స్థానిక ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లోనే బ్రిడ్జి నిర్మాణానికి రంగులు అద్ది ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించనున్నారు. బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు, ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జంకె విజయ శ్రీనివాస్ రెడ్డి లకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# విజయశాంతి దంపతులకు బెదిరింపులు

### చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు

**హైదరాబాద్,ఏప్రిల్12:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటె-ట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మీ ఇద్దరినీ చంపేస్తా - రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్ స్పందించకపోవడంతో.. చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా.. ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు.

# వనజీవి మరణాన్ని ఆపలేకపోయాం, ఆయన ఆశయాన్నైనా బతికిద్దాం !

**(చెట్ల రామయ్య మరణానికి స్పందిస్తూ కన్నీటి అక్షర నివాళి)**

చెట్లు కన్నీరు కార్చుతున్నాయి. వనాలు విలపిస్తున్నాయి. వాగులు వంకలు వగసి వగసి ఏడుస్తాన్నాయి. దరిపల్లి ఇంటి పేరును భారతావని వనజీవి లేదా చెట్లగా మార్చేసింది. దరిపల్లి రామయ్య 01 జూలై 1937న లాలయ్య-పుల్లమ్మ దంపతులకు ఖమ్మం జిల్లా రెడ్డిపల్లిలో జన్మించి, తన జీవిత కాలంలో కోటికి పైగా మొక్కలు నాటి వనజీవి లేదా చెట్ల రామయ్యగా మారిపోయారు. 5వ తరగతి వరకు చదివిన రామయ్య ఉపాధ్యాయుల ప్రేరణతో చిన్నతనం నుంచే మొక్కల పెంపకాన్ని ఒక అభిరుచిగా మార్చుకొని ఇండ్లు, కార్యాలయాలు, ఖాళీ స్థలాలు, ప్రైవేట్ ప్రాంగణాలు, దేవాలయాలు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుతూ తన జీవితంతో హరిత వనాలను భాగం చేసుకున్నారు. వృత్తిరీత్యా కుండలు చేస్తూ, పాలు అమ్ముతూ తన జీవనోపాధిని కొనసాగించిన రామయ్య శుభకార్యాలకు మొక్కలను బహుకరించడం ప్రారంభించి మనకు మార్గం చూపారు.

**మొక్కలే ప్రపంచంగా సాగిన చెట్ల రామయ్య జీవితం :**

మొక్కలపై ఉన్న ప్రేమకు గుర్తుగా తన మనుమలు, మనుమరాళ్లకు హరిత లావణ్య, చందన పుష్ప, కబంధ పుష్ప, వనశ్రీ అని నామకరణం చేసి చెట్లపై తన ప్రేమను ప్రకటించారు. జీవితాంతం తన జీవనోపాధిని కొనసాగిస్తూనే, వర్షాకాలంలో మొక్కలు నాటడం, ఇతర సమయాల్లో అడవుల నుంచి విత్తనాలు సేకరించడం, విత్తనాలు పంచడం, వ్యర్థ పదార్థాల నుంచి ప్రచార సామాగ్రిని తయారు చేసుకోవడం, వృక్షోవృక్షతి రక్షిత నినాద ప్లేకార్డులను సగర్వంగా చేత పట్టుకొని తిరగడం, చిన్న చిన్న మట్టి కుండలు/ప్లాస్టిక్ డబ్బాలు/రింగుల్లో కూడా మొక్కలు పెంచడం తన నిత్యకృత్యంగా మారింది. రామయ్య కృషిని గుర్తించిన మహారాష్ట్ర, తెలంగాణ ప్రభుత్వాలు ఆయన జీవితాన్ని పాఠ్యాంశంగా కూడా బోధించడం హర్షదాయకం.

వనజీవి రామయ్య కృషిని గుర్తించిన ప్రభుత్వాలు 2017లో పద్మశ్రీ, వనమిత్ర, గౌరవ డాక్టరేట్, 1995లో భారత ప్రభుత్వ వనసేవా పురస్కారం, రోటరీ క్లబ్ అవార్డు, రాష్ట్ర ప్రభుత్వం మోపెడ్‌తో పాటు నెలకు 1500/- భత్యం లాంటి గుర్తింపును పొందారు. తన 87వ ఏట 12 ఏప్రిల్ 2025న గుండెపోటుతో మరణించిన చెట్ల రామయ్య వదిలి వెళ్లిన హరిత పర్యావరణ ఉద్యమం నిరంతరం కొనసాగాలి, భవిష్యత్తు తరాలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి. ఆయన మరణించినా ఆయన ఆశయాన్ని మాత్రం బతికించే గురుతర బాధ్యత మనం మీద ఉన్నది.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# టిటిడి గోశాలపై దుష్ప్రచారం

**కడప,ఏప్రిల్12:** టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫైర్ అయ్యారు.. కడపలో మీడియాతో మాట్లాడిన ఆయన.. తిరుమలలో అన్ని పూజా కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయి... ఆగమ శాస్త్రము ప్రకారం అన్ని పూజా కార్యక్రమాలు చేపడుతున్నాం.. గోశాలలో కొన్ని ఆవులు చనిపోయాయని చేస్తున్న ప్రచారం గోబెల్స్ ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు.. గోవుల విలువ తెలియని వ్యక్తులు ఈ ప్రచారం చేస్తున్నారన్న ఆయన.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోవును తల్లిగా భావిస్తారు... తల్లి లాంటి గోవుల పరిస్థితిని సీఎం, డిప్యూటీ- సీఎం ప్రతిరోజు పరిశీలిస్తున్నారు.. టీటీడీ గోశాలలో 230 మంది పరిచారకులు పనిచేస్తున్నారు... గోశాలలో అన్ని వసతులు ఉన్నాయని తెలిపారు. గోవులు వయసు పైబడి, అనారోగ్యంతో చనిపోయే ఘటనలను భూతద్దంలో చూపిస్తున్నారన్నారు మంత్రి ఆనం.. టీ-టీ-డీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే వారు పనిగా పెట్టు-కున్నారని.. ఇది వారి అజ్ఞానానికే నిదర్శనం.. తల్లి గురించి మాట్లాడుతున్నారు మీరు.. మీకు మీ నాయకుడికి తల్లి గురించి తెలుసా? ఈ కొడుకుకు నేను ఎందుకు తల్లిగా ఉన్నానని బాధపడిన పరిస్థితి ఉంది కదా? అని ప్రశ్నించారు. అమ్మ అన్న పదానికి అర్థం తెలియని వ్యక్తి మీ నాయకుడు... టీ-టీ-డీలో ఎంత అవినీతిని మూట కట్టకున్నారో మీకు తెలుసా...? అని నిలదీశారు.. సనాతన ధర్మం గురించి, హిందూ ధర్మం గురించి నీ కుటు-ంబంలో నువ్వు అమలు చేస్తున్నావా..? అంటూ భూమన కరుణాకర్ రెడ్డిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విరుచుకు పడ్డారు..

# ఆవేశాగ్ని రగిల్చిన జలియన్‌వాలా భాఘ్ నరమేధం

**(13 ఏప్రిల్ "జలియన్‌వాలా భాఘ్ నరమేధ దుర్ఘటన దినం" సందర్భంగా)**

మొదటి ప్రపంచ యుద్ధం మిగిల్చిన గాయాలకు లేపనాలు రాస్తున్న వేళలవి. యుద్ధం మిగిల్చిన క్షతగాత్రుల రోదనలు మిన్నంటుతున్న అకాలాలవి. ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటుకున్న క్షణాలవి. అంటువ్యాధులు వెంటాడుతున్న అనారోగ్య రోజులవి. జాతీయ స్వాతంత్ర్యోద్యమం పుంజుకుంటున్న గడియలవి. 13 లక్షల భారత జవాన్లు విదేశాల్లో సేవలందిస్తూ పడిన వేదనలను గుర్తు చేసుకుంటున్న విపరీత పరిస్థితులవి. 43,000 మంది భారత సైనికులు ప్రాణత్యాగం చేసి, విషాదంలో మునిగిన నిమిషాలవి. దుష్ట బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం పిడికిలి బిగించి గర్జిస్తున్న గళాల సమయమది. చట్ట విరుద్ధంగా చేసిన రౌలట్ చట్టాన్ని బూచీగా చూపుతూ అణచివేతలు, అకారణ అరెస్టులు, అక్రమ నిర్బంధాలు, అసత్య అనుమానిత అరెస్టులకు తెగబడిన తెల్ల దొంగలకు వ్యతిరేకంగా భారతీయుల కడుపులు ఉడికిపోతున్న సందర్భాలవి.

## డైయ్యర్ రాక్షస దుశ్చర్యకు వందల ప్రాణాలు గాల్లో కలిశాయి:

రౌలట్ చట్టం (బ్లాక్ చట్టం) గూర్చి పూర్తిగా అవగాహన లేని సామాన్య అమాయక అమృత్‌సర్ నగరవాసులు స్వర్ణదేవాలయ సమీపానగల జలియన్‌వాలా భాఘ్(భాఘ్ అనగా గార్డెన్ లేదా పూల తోట)లో 13 ఏప్రిల్ 1919 రోజున బైసాఖీ పర్వదినం శుభ వేళలో శాంతియుతంగా సమావేశం ఏర్పాటు చేయడంతో 10,000లకు పైగా పురుషులు, స్త్రీల, పిల్లలు ఆ సమావేశానికి హాజరై రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా తమ నిరసన గళాలను విప్పడానికి ప్రయత్నిస్తున్న సమయం, సందర్భం అది. ఈ సమావేశం గూర్చి సమాచారం అందుకున్న బ్రిగేడియర్-జనరల్ రెగినాల్డ్ డైయ్యర్ ఆవేశంతో జలియన్‌వాలా భాఘ్ ప్రాంతానికి తమ సాయుధ సైన్యంతో చేరి అమాయక ప్రజలను చుట్టుముట్టి ప్రవేశ ద్వారం వద్ద పరుగెత్తుతున్న ప్రజలపై కాల్పులు జరపడానికి ఆదేశాలివ్వడంతో నిర్దాక్షిణ్యంగా 10 - 12 నిమిషాల పాటు 1,650 రౌండ్ల కాల్పులు జరపడంతో శవాలు దిబ్బలు, గాయపడిన వారి హాహాకారాలు మిన్నంటాయి. ఈ దుర్మార్గపు దుశ్చర్యకు 379 మంది ప్రాణాలు అర్పించగా, 1,200 మంది గాయపడడం జరిగింది. భారత జాతీయ కాంగ్రేస్ వివరాల ప్రకారం దాదాపు 1,000కి పైగా మరణించినట్లు, 1,500 మందికి పైగా గాయపడినట్లు తెలుస్తున్నది.

**భారతీయుల రక్తం మరిగించిన మారణహోమం దుర్ఘటన:**

ఈ అక్రమ నరమేధ దుర్ఘటనతో రగులుకున్న స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ఉద్యమాలు ఎగిసి పడ్డాయి. భగత్ సింగ్ లాంటి లక్షల మంది భారతీయ దేశభక్తుల్లో ఆవేశం రాజుకున్న దుర్ఘటన జలియన్‌వాలా భాఘ్ నరమేధ ఉదంతం. ఈ దుర్ఘటన అనంతరం అదే స్థలంలో స్మారక స్థూపం నిర్మించాలని నాటి కాంగ్రేస్ తీర్మానం చేయడం, 1960 ఏప్రిల్ 13న స్మారక స్థూపం ప్రారంభం కావడం గూర్చి మనకు తెలుసు. జలియన్‌వాలా భాఘ్ మారణకాండ రగిల్చిన అఖండ జ్వాలలు, భవన గోడలపై బులెట్లు తగిలిన గుర్తులు, కాల్పుల భయానికి దుక్కుతోచని స్థితిలో తోట బాయిలో దూకి మరణించిన విషాదకర దృశ్యాలు నేటికీ దేశభక్తుల మదిలో రగులుతూనే ఉన్నాయి. ఏనాటికీ మరిచిపోలేని అమానవీయ రాక్షస డైయ్యర్ అహంకారాన్ని తమ మనసుల్లోనే గోరీ కట్టిన భారతీయులు నేటికీ వలస పాలకులను శత్రువులుగానే చూస్తున్నారు. ఈ నరమేధ దుర్ఘటన, అమాయకుల ప్రాణ త్యాగాల పునాదుల మీద స్వాతంత్ర్య పోరాటం ఉవ్వెత్తున ఎగిసిపడడంతో తెల్ల దొంగలు పారిపోక తప్పని పరిస్థితులు ఏర్పడడం జరిగిందని గమనించాలి. ఈ మారణహోమం బ్రిటీష్ పాలకుల దురహంకారానికి నిదర్శనంగా నిలుస్తున్నదని, వారి పాలనపై ప్రతి భారతీయుడు కత్తి దూసే పరిస్థితులు రావడం జరిగిందని, స్వాతంత్ర్య స్వేచ్ఛకు ద్వారాలు తెరుచుకోవడం ప్రారంభమైందని గుర్తుంచుకోవాలి. జలియన్‌వాలా భాఘ్ అమర వీరులకు మనస్ఫూర్తిగా నివాళులు సమర్పిద్దాం, జై హింద్? అంటూ నినదిద్దాం.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ధాన్యం సేకరణలో అస్పష్ట విధానం !

ధాన్యం కావచ్చు...పండించిన పంటలు ఏవైనా కావచ్చు...ఏటా రైతులకు తిప్పలు తప్పడం లేదు. పాలకులు మాటలే తప్ప క్షేత్రస్థాయిలో పథకాలు అమలు కావడం లేదు. కనీస మద్దతు ధరలు ప్రకటించినా వాటిని అమలు చేయడంలో శ్రద్ధ చూపడం లేదు. తాలు పేరుతో, దడవాయి పేరుతో దోచేస్తున్నారు. పంటలకు సకాలంలో రుణాలు అందడం లేదు. బ్యాంకులు కూడా పైకి చెప్పినంతగా ఉదారంగా ఉండడం లేదు. పంటరుణాలను ప్రైవేట్ వ్యక్తుల నుంచే తెచ్చుకోవాల్సి వస్తోంది. దళారులు కొన్న తరవాతే ప్రభుత్వం అధికారులు రంగప్రవేశం చేస్తారు. పంటల కోసం తెచ్చిన పెట్టుబడి అప్పులు తీర్చే తొందరలో ధాన్యాన్ని, పంటలను వచ్చిన రేటుకు, అంటే దళారుల రేటుకు అమ్ముకోక తప్పడం లేదు. ఇదంతా క్షేత్రస్తాయిలో అధికారులకు తెలుసు. మార్కెట్ కమిటీలు పెట్టినా,సహకారసంఘాలు ఉన్నా.. ధాన్యం చేతికొచ్చే సమయానికి తిప్పలు పడక తప్పడం లేదు. పంట ఏదైనా ఇదే దుస్థితి ఉంది. కొనుగోళ్ల విషయంలో ఆందోళనలు రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా ఉందే తప్ప రైతులను ఆదుకునే విధానంలా ఉండడం లేదు. ఇందులో అన్ని పార్టీలు ఎవరికివారు తమవంతు రాజకీయ లాభం కోరే పాత్ర పోషిస్తూ రక్తి కట్టిస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది. జానికి కేంద్రం తీరు కూడా ఏ మాత్రం సరిగా లేదు.ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. ధాన్యం కొనుగేళ్లే కాదు..అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. రైతులు బతకడానికే కష్టపడుతున్నారు. మనలను బతికించడానికి వారు వ్యవసాయం చేస్తున్నారు. కేంద్రం పెట్రో, డీజిల్,గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెంచుతూ పోతున్నది. సామాన్యులు నానాయాతనలు పడుతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ధాన్యం ధరలను ఏటేటా పెంచడం లేదు. ఎవరికి వారు ధాన్యం ధరలు ని÷-ణయించుకునే పరిస్థితి లేదు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుని.. ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా పంటలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. రైతుల పట్ల ఎలాంటి వివక్ష చూపడం లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్న ధాన్యం కొనుగోళ్లు మాత్రం సజావుగా సాడం లేదు. ఇప్పుడు వడగళ్ల వానల కాలం. ధాన్యం కల్లాల్లోకి చేరకముందే తడిసి ముద్దవుతోంది. కల్లాల్లో కొన్నిసార్లు తడిసి కొట్టుకు పోతోంది. ఇదంతా దైవాధీనంగా రైతుల పరిస్థితి ఉంది. మార్కెట్లో పత్తి, మిర్చి, వరి తదితర పంటలు వచ్చినా..ట్రాక్టర్లు బారులు తీరినా సక్రమంగా అమ్ముకుని ఇంటికి చేరుతామన్న ధైర్యం రైతుల్లో ఏ రోజూ కనిపించడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపినా ..ఏటేటా మాత్రం ధాన్యం అమ్మకాల వ్యయహారం ప్రహసనంగా మారుతోంది. తెలంగాణలో డీసెంట్రలైజ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం (డీసీపీ)లో బియ్యం సేకరిస్తున్నామని.. పంజాబ్ నుంచి నాన్ డీసీపీ విధానంలో సెంట్రల్ పూల్ ద్వారా బియ్యం సేకరించి ఇతర రాష్ట్రాలకు పంపిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉందని కేంద్ర అధికారులు చెప్పారు. తెలంగాణ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణతోపాటు దక్షిణ భారతదేశం నుంచి ఎఫ్‌సీఐ సేకరించే బాయిల్డ్ రైస్‌ను సెంట్రల్ పూల్ కింద కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు పంపిస్తామని అధికారులు తెలిపారు. తెలంగాణ కూడా పశ్చిమ బెంగాల్,



బిహార్‌లకు బాయిల్డ్ రైస్‌ను పంపుతుంది. తెలంగాణలో బాయిల్డ్ రైస్ వినియోగం లేనందున మొత్తం బియ్యాన్ని ఎఫ్‌సీఐకే పంపిస్తూ వస్తోంది. దేశంలో బాయిల్డ్ రైస్ బియ్యానికి డిమాండ్ లేకుండా పోయింది. అంతుకే రా రైస్ మా త్రమే సేకరిస్తున్నారు. నిజంగానే జాతీయ విధానం రావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరా డాలి. అందుకే వరి,మిర్చి తదితరు పంటల కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏటా విమర్శల పర్వం కొనసా గుతూనే ఉంది. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. దీనిని కడవరకు ముందుకు తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వాలదే. పడించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావాలి. అసలే వడగళ్ల సీజన్‌లో ధాన్యం తడిసినా, చేలో నష్టపోయినా తక్ష ణం పరిహారం అందాలి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వారితోనే చర్చించాలి. పాలకులు ఇన్నేళ్లయినా రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉం డడం లేదు. ఈ విధానం పోవాలి. కేంద్ర,రాష్ట్రాలు కలసి పంటల కొనుగోళ్లపై సమగ్రంగా చర్చించాలి. రైతులకు ఏది చేస్తే లాభమో దానిని అనుసరించాలి.

## మొక్కలే శ్వాసగా...మొక్కలే ఆశగా జీవించిన వనజీవి పద్మశ్రీ రామయ్య గుండెపోటుతో మృతి

● కోటి మొక్కలు నాటి రికార్డు సృష్టించిన ప్రకృతి ప్రేమికుడు

**ఖమ్మం,ఏప్రిల్12:** మొక్కలే శ్వాసగా...మొక్కలే జీవితంగా..మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.



## అన్నదాతను దెబ్బతీస్తున్న అకాల వర్షాలు

● దళారుల ప్రమేయంతో దక్కని మద్దతు ధరలు ● సకాలంలో ధాన్యం సేకరించలేక పోతున్న ప్రభుత్వం



**నిజామాబాద్,ఏప్రిల్12:** తీవ్రమైన ఎండలు, ఈదురు గాలుల బీభత్సం, అకాల వర్షాలతో ఆదరబాదరగా పంటలను అమ్మేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఏర్పడింది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా..ఎలాంటి ప్రయోజ నం ఉండదని రైతులు అంటున్నారు. అన్నదాతల అవసరాలు, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ఈ యేడు మొక్కజొన్న పంట కొనుగోళ్లపై సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం వరికి ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని చెప్పడంతో జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలనే ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, తదితర పంటలు సాగయ్యాయి. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగం పంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదంటున్నారు. కొన్ని జిల్లాల్లో మార్క్‌ఫెడ్ అధికారులు సగం పంటలను మాత్రమే కొనుగోలు చేసి టార్గగెట్ పూర్తయ్యిందని ప్రకటించుకు న్నారు. ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కొనుగోలు పక్రియను మొదలు పెట్టకపోవడంతో మద్దతు ధర కొందరికే దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారు లను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటు న్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపె డుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతేడాది రైతులు ఆందోళనలు, ధర్నా లు, నిరసనలు చేపట్టడంతోనే దిగొచ్చిన ప్రభుత్వం.. చివరి సమయంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడవడంతో మద్దతుధరలో కోతలు విధించారు. చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలుగా పోసి అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. వాతావరణం సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చినా.. కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు. ఈదురుగా లుల బీభత్సం, అకాల వర్షాలకు పంట దిగుబడులు తడిసిపోయే అవకాశం ఉందని, మరో పక్షం రోజుల్లో అకాల వర్షాలు, ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

## విదేశీ విద్యార్థులపై ట్రంప్ వీరంగం

వలసదారులు, విదేశీ విద్యార్థుల విషయంలో అగ్రరాజ్యం ఆంక్షలు మరీ మితిమీరుతున్నాయి.పేరుకు ప్రజాస్వామిక దేశమే అయినా, పెత్తందారీ పోకడలు పోతూ విదేశీయులను ముప్పుతిప్పలు పెడుతోంది. ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులపై విరుచుకుపడటం మొదలుపెట్టారు. తమ దేశా నికి వచ్చి ఇక్కడే తిష్ఠ వేసుకుని కూర్చుని, ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తు న్నారనే ఆగ్రహంతో అక్రమ వలసదారుల్ని యుద్ధవిమానాల్లో ఆయా దేశాలకు తిప్పి పంపించిన ట్రంప్ మహాశయుడు అంతటితో ఆగలేదు. తమ యూని వర్శిటీల్లో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులను ఎలా క్షోభపెట్టాలా అనేది ఇప్పుడు ఆయన ఎజెండాలో ప్రధానంశమైంది. లేనిపోని ఆంక్షలు విధిస్తూ, విద్యార్థులను వెనక్కు పంపే బృహత్తర కార్యక్రమానికి ఆయన తెరతీశారు.సామాజిక మాధ్య మాల్లో యూదు వ్యతిరేక పోస్టులు పెట్టినా, వాటిని లైక్ చేసినా, షేర్ చేసినా తప్పే నంటోంది ఆయన ప్రభుత్వం. అంతేకాదు, వేగంగా వాహనం నడిపినా వీసా రద్దు చేస్తామంటూ మతిమాలిన ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే విద్యార్థి వీసాల్లో కోత విధిస్తున్న అమెరికా ప్రభుత్వం, ఎలాగోలా వీసా సంపాదించి వివిధ యూని వర్శిటీల్లో చదువుకుంటున్న విద్యార్థులపైనా ప్రతాపం చూపిస్తూండటంతో పరిస్థితి గందరగోళంగా మారింది. విద్యార్థి వీసాల్లో అమెరికా కోత విధించడం బైడెన్ హయాంలోనే మొదలైనా, ట్రంప్ ఆ విధానాన్ని మరింత దూకుడుగా ముందుకు తీసుకువెళ్తున్నారు. గత ఏడాది 40 శాతం వీసాలు తిరస్కరణకు గురి కాగా, ఈ ఏడాది ఆ సంఖ్య రెట్టింపునకు పైనే ఉంటుందని అంచనా. స్టూడెంట్ వీసాలు మొ దలు గ్రీన్ కార్డు దరఖాస్తుదారుల వరకూ అందరిపైనా నిఘా పెడుతోంది. పాల స్తీనియన్ ఇస్లామిక్ జిహాద్, లెబనాన్ హెజ్బొల్లా, యెమెన్ హుతీల గ్రూపులను అమెరికా చాలాకాలం క్రితమే ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించింది.వీటికి మద్దతు గా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే యూదు వ్యతిరేక చర్యలుగా పరిగ ణించి, వీసాలు రద్దు చేస్తామంటోంది. ఉగ్రవాద గ్రూపులకు మద్దతు పలకడం నేరమే కావచ్చు, కానీ, అందుకు ఏకంగా వీసాలు రద్దు చేసి, విద్యార్థుల్ని స్వదేశాలకు తిప్పిపంపడం దారుణం.

# కోహ్లీకి షాక్ ఇచ్చిన పూమా



అంతర్జాతీయ క్రికెట్‌లో దూకుడు స్వభావం అంతకు మించిన ఆట తీరుతో కోట్ల మంది అభిమానులు సంపాదించుకున్నాడు విరాట్ కోహ్లీ. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2025లో చాలా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇలాంటి టైంలో ఆయన ఆదాయానికి సంబంధించిన ఓ వార్త సంచలనంగా మారుతోంది. ఇప్పటికే ఆయన టీ 20 ఫార్మాట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. వన్డేలు, టెస్టులు ఎన్ని సంవత్సరాలు ఆడతాడో తెలియదు. అందుకే కొన్ని కీలక కంపెనీలు తమ ఒప్పందాలను పునరుద్ధరించడానికి ఆలోచిస్తున్నారు. పుమా కంపెనీ ఒప్పందం ఈ ఏడాదితో ముగిసింది. ఇప్పుడు ఎంఆర్‌ఎఫ్‌తో ఒప్పందం కూడా ఈఏడాదితో ముగియనుంది. భారతీయ క్రికెటర్ విరాట్ కోహ్లీ స్పోర్ట్స్ కంపెనీ 'పుమా' మధ్య ఒప్పందం క్లోజ్ అయింది. 8 సంవత్సరాల తర్వాత వారి ఒప్పందం ముగిసింది. దీన్ని పునరుద్ధరించేందుకు ఆ సంస్థ అంగీకరించడం లేదు. ఇలాంటి పెద్ద సంస్థలు ఒప్పందాలు కొన్ని సంవత్సరాలకు చేసుకుంటారు. కానీ కోహ్లీ ఎన్నేళ్లు ఆడతాడో తెలియకపోవడంతో పుమా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. కొత్త క్రీడాకారుడితో ఒప్పందం చేసుకునేందుకు ఆ సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ పుమాతో ఒప్పందం కారణంగా కోహ్లీ రూ. 110 కోట్లు సంపాదించాడు.విరాట్‌తో ఒప్పందం పూర్తి అవ్వడం రెన్యూవల్ చేసుకోకపోవడంపై ఆ సంస్థ ప్రతినిధులు కీలక వ్యాఖ్యలు చేశారు. లాంగ్ రన్‌లో ఆడే కొత్త క్రీడాకారుడితో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు వాళ్లు చెబుతు న్నారు. పుమాతో ఒప్పందం పూర్తి కావడంతో ఇప్పుడు కోహ్లీ ప్రత్నమ్నాయ మార్గాలపై దృష్టి పెట్టారు. అందుకే ఇండియన్ బ్రాండ్‌లు చూస్తున్నాడు. అందుకే అతను 'అగిలిటాస్' తో కలిసి నడవబోతున్నారు. లైవ్ మింట్‌లో వచ్చిన నివేదిక ప్రకారం... విరాట్ కోహ్లీ త్వరలోనే 'అగిలిటాస్'తో ఒప్పందం చేసుకోనున్నాడు. పుమా ఇండియా, సౌత్-ఈస్ట్ ఆసియా ప్రాంతాల మాజీ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ గంగూలీ ఈ 'అగిలిటాస్' సంస్థను 2023లో స్థాపించారు. ఈ సంస్థ క్రీడలకు సంబంధించిన వస్తువులు ఉత్పత్తి చేస్తోంది. భారతదేశం సహా విదేశాల్లో కూడా విక్రయిస్తుంది. గత సంవత్సరం ఈ సంస్థ భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో విక్రయాల కోసం ఇటాలియన్ స్పోర్ట్స్ బ్రాండ్ 'లోటో' లైసెన్స్ కూడా పొందింది.విరాట్ కోహ్లీ స్వయంగా 'అగిలిటాస్' సంస్థలో డబ్బు పెట్టుబడి పెట్టబోతున్నారని కూడా పేర్కొన్నారు. IPL 2025 జరుగుతున్న టైంలోనే కొత్త ఒప్పందంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# తారస్థాయికి అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం

**బీజింగ్:** అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తారస్థాయికి చేరింది. అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ తాను ప్రకటించిన ప్రతీకార సుంకాల అమలును 90 రోజులపాటు నిలుపుదల చేసినా.. చైనాకు మాత్రం ఆ ఊరటనివ్వలేదన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం కూడా మరో 20 శాతం అదనపు సుంకాలు వేసి మొత్తం డ్రాగన్‌పై 145 శాతానికి చేర్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చైనా కూడా దీటుగా స్పందించింది. తమ దేశంలోకి వచ్చే అమెరికా వస్తూత్పత్తులపై మరో 41 శాతం టారిఫ్‌లు పడుతాయని స్పష్టం చేసింది. దీంతో అమెరికాపై చైనా అదనపు సుంకాల భారం 84 శాతం నుంచి 125 శాతానికి పెరిగిపోయింది. శనివారం నుంచి పెంపు అమల్లోకి రానున్నది. కాగా, పరస్పర సుంకాలపై అమెరికాతో చర్చలకు సిద్ధమని చెప్తూనే.. బెదిరింపులకు పాల్పడితే ఊరుకోబోమని చైనా హెచ్చరిస్తున్నది. ఇందుకు తగ్గట్టుగానే ట్రంప్ దూకుడుకు తగ్గట్టుగా జిన్‌పిన్ సర్కారు ముందుకెళ్తున్నది చూస్తూనే ఉన్నాం. ఇక అమెరికా టారిఫ్‌ల పెంపు అంశాన్ని ప్రపంచ ఆర్థిక చరిత్రలో ఓ పెద్ద జోక్‌గా చైనా కస్టమ్స్ టారిఫ్ కమిషన్ అభివర్ణించింది. అంతేగాక 125 శాతం సుంకాల భారం వల్ల చైనాలో అమెరికా వస్తూత్పత్తులకు ఇక గిరాకీ ఉండబోదని, కాబట్టి మళ్లీ చైనాపై ట్రంప్ సుంకాలను పెంచినా.. దానికి మేమేమీ స్పందించబోమని కమిషన్ చెప్పింది. అయితే అమెరికా టారిఫ్‌లపై చివరిదాకా పోరాడుతామని పునరుద్ఘాటించింది.



**ఈయూతో కలిసి ఉమ్మడి పోరు**

అమెరికా ప్రతీకార సుంకాలపై ఆయా దేశాల మద్దతు కూడగట్టే పనిలో బిజిబిజీగా ఉన్న చైనా.. యూరోపియన్ యూనియన్ (ఈయూ)పైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నది. ఈయూ కూటమిలో చాలా దేశాలు ఉండటం, ట్రంప్ ఎక్కువగా టారిఫ్‌లు వేసిన దేశాల జాబితాలో అవీ భాగం కావడంతో ఆ వైపు నుంచి డ్రాగన్ పావులు కదుపుతున్నది. ఇందులో భాగంగానే తాజాగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పిన్.. ఈ టారిఫ్ వార్‌పై ఉమ్మడి పోరుకు పిలుపునిచ్చారు. అందులో భాగం కావాలని ఈయూను కోరారు. ఇక ఈ వాణిజ్య యుద్ధంలో ఎవరూ విజేత కాలేరన్న ఆయన ప్రపంచంపై ఈ తరహా విధానాలను అనుసరిస్తే ఒంటరిగా మిగిలిపోతారని ట్రంప్‌ను హెచ్చరించారు. ఇప్పటికే అమెరికా తీరుపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చైనా ఫిర్యాదు చేసిన సంగతి విదితమే.

**టారిఫ్‌లకు బ్రేక్.. భారత్ ఏం చేయాలి?**

భారత్-అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అమలుకు చర్చలను వేగవంతం చేయాలని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) అధ్యక్షుడు ఎస్‌సీ రల్హన్ సూచించారు.

చైనాపై అధిక టారిఫ్‌ల నేపథ్యంలో అక్కడి ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలను ఆకర్షించి ఆ పెట్టుబడులు భారత్‌కు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) చైర్మన్ పంకజ్ మహీంద్రూ సలహా ఇచ్చారు. అల్యూమినియం ఉత్పత్తులపై అమెరికా ఈ ఏడాది మార్చిలోనే 25 శాతం అదనపు సుంకాలను వేసిందని, దీంతో టారిఫ్‌ల వాయిదా వల్ల తమకేమీ ఊరట దక్కలేదని భారతీయ మినరల్ ఇండస్ట్రీస్ సమాఖ్య అదనపు ప్రధాన కార్యదర్శి బీకే భాటియా అంటున్నారు. కాబట్టి అమెరికాతో చర్చల సందర్భంగా ఈ పరిశ్రమపైనా భారం తప్పేలా కృషి చేయాలని మోదీ సర్కారును కోరుతున్నారు.

టారిఫ్‌లు వాయిదాపడ్డప్పటికీ అమెరికాపై ఎక్కువగా ఆధారపడకపోవడమే భారత్‌కు మంచిదని, కనుక ఇతర దేశాల మార్కెట్లపై దృష్టిసారించి అక్కడి ఎగుమతులు పెరిగేలా చూసుకోవాలని కేంద్రానికి ఈవై ఇండియా ట్యాక్స్ పార్ట్‌నర్ బిపిన్ సప్రా సూచించారు.

అమెరికాలో చైనా దిగుమతులపై 145 శాతానికి టారిఫ్‌లు చేరడంతో అక్కడ భారతీయ ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరగవచ్చని గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) అంచనా వేస్తున్నది.

# చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్

శుభ్‌మన్ గిల్ శనివారం తన పేరు మీద ఒక ప్రత్యేక రికార్డును నమోదు చేశాడు. గుజరాత్ టైటాన్స్ జట్టు తరపున ఐపీఎల్‌లో 2000 పరుగులు పూర్తి చేసిన మొదటి ఆటగాడిగా నిలిచాడు. లక్నోలోని ఎకానా స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో గిల్ ఈ ఘనతను సాధించాడు. ఈ మ్యాచ్ కు ముందు ఈ రికార్డును సాధించడానికి శుభ్‌మన్ గిల్‌కు 53 పరుగులు అవసరం. లక్నోలో జరిగిన ఈ మ్యాచ్ లో 11వ ఓవర్ ఐదో బంతికి సింగిల్ తీయడం ద్వారా శుభ్‌మన్ గిల్ 2000 పరుగులు పూర్తి చేశాడు. ఐపీఎల్ 2024కు ముందు శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ జట్టు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. జట్టు కెప్టెన్ గా తన మొదటి సీజన్‌లో 12 మ్యాచ్ ల్లో మొత్తం 426 పరుగులు చేశాడు కానీ గుజరాత్ జట్టును ప్లే ఆఫ్స్ కు నడిపించడంలో విజయం సాధించలేకపోయాడు. ఈ సీజన్ లో శుభ్‌మన్ గిల్ రెండో అర్థశతకం సాధించాడు. గిల్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై కేవలం 38 బంతుల్లో 60 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన గుజరాత్ టైటాన్స్ నాలుగో లీగ్ మ్యాచ్ లో శుభ్‌మన్ గిల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. గిల్ 43 బంతుల్లో 61 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.శుభ్‌మన్ గిల్ 2018లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున తన ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించాడు. దీని తర్వాత ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ అతడిని రూ.8 కోట్లకు తమ జట్టులోకి చేర్చుకుంది. గుజరాత్ తరపున తన తొలి సీజన్ లో శుభ్‌మన్ గిల్ 16 మ్యాచ్ ల్లో 483 పరుగులు చేసి జట్టును ఛాంపియన్ గా చేయడంలో కీలక పాత్ర పోషించాడు. రెండో సీజన్ లో శుభ్‌మన్ గిల్ 3 సెంచరీలు, 4 అర్థ సెంచరీలు చేయడం ద్వారా అద్భుతంగా రాణించాడు. మొత్తం 890 పరుగులు సాధించడం ద్వారా ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకున్నాడు.ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు పంజాబ్ లో జన్మించిన శుభ్‌మన్ గిల్ ను గుజరాత్ టైటాన్స్ రూ.16.50 కోట్లకు నిలుపుకుంది. శుభ్‌మన్ గిల్ తర్వాత గుజరాత్ టైటాన్స్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో సాయిసుదర్శన్ ఉన్నాడు. ఈ తమిళనాడు బ్యాటర్ ఇప్పటివరకు గుజరాత్ టైటాన్స్ జట్టు తరపున 31 మ్యాచ్ లు ఆడి 1300 కంటే ఎక్కువ పరుగులు చేశాడు.



# రిజ్వాన్ ఇంగ్లీష్‌పై నెటిజన్ల మండిపాటు



పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ కొంతకాలంగా ట్రోలింగ్‌కు గురవుతున్నాడు. ప్రెస్ కాన్ఫరెన్స్, మ్యాచ్‌ల సందర్భంగా తాను ఇంగ్లిష్‌లో మాట్లాడడాన్ని సోషల్ మీడియాలో నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. దీనిపై రిజ్వాన్ తాజాగా స్పందిస్తూ కాస్త ఎమోషనల్ అయ్యాడు. ఇలాంటి ట్రోలింగ్స్ తాను పట్టించుకోనని అన్నాడు. దేశం తన నుంచి క్వాలిటీ క్రికెట్ కోరుకుంటుందని, ఇంగ్లిష్ కాదని పేర్కొన్నాడు. తన గురించి బయట ఎవరు ఏమనుకున్నా పట్టించుకోనని రిజ్వాన్ అన్నాడు. తనకు వచ్చిన భాషలోనే మాట్లాడుతానని చెప్పాడు. పాకిస్థాన్? కోసం నాణ్యమైన క్రికెట్ ఆడటమే తన పని అని, ఇంగ్లిష్?లో మాట్లాడడం కాదని పేర్కొన్నాడు. 'బయట నుంచి చాలా కామెంట్స్? వినిపిస్తుంటాయి. నేను వాటిని పట్టించుకోను. కానీ ఒక విషయంలో మాత్రం నేను గర్వంగా ఫీలవుతాను. నేను ఏం మాట్లాడినా అది నా మనసులో నుంచే వస్తుంది. నాకు ఇంగ్లిష్‌లో బాగా మాట్లాడడం రాదు. సరైన చదువు లేదని పశ్చాత్తాప పడుతుంటా. అంతేకానీ పాక్ కెప్టెన్ హోదాలో ఇలాంటి ఇంగ్లిష్ మాట్లాడుతున్నందుకు సిగ్గుగా భావించను"నా నుంచి క్వాలిటీ క్రికెట్ కావాలని డిమాండ్ చేయండి. అంతేకానీ ఇంగ్లిష్ గురించి కాదు. నేను పెద్ద చదువులు కంప్లీట్ చేయలేదు. అందుకే ఇంగ్లిష్‌లో మాట్లాడేటప్పుడు కాస్త ఇబ్బంది పడుతుంటాను. ఈ విషయంలో జూనియర్లకు ఓ సలహా ఇస్తాను. బాగా చదువుకొని క్రీడల్లోకి రావాలి. లేదంటే స్టడీస్ కంటిన్యూ చేయాలని సూచిస్తాను. అప్పుడు ఇంగ్లిష్ బాగా మాట్లాడగలరు. నా విషయానికొస్తే ఇప్పుడు నేను క్రికెట్ వదిలేసి ప్రొఫెసర్‌గా మారలేను. నాకంత టైమ్? కూడా లేదు' అని రిజ్వాన్ చెప్పాడు. కాగా, పాకిస్థాన్ కొద్ది కాలంగా నాణ్యమైన క్రికెట్ ఆడలేకపోతోంది. వరుస వైఫల్యాలతో విమర్శలు ఎదుర్కొంటోంది. ఇటీవల పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లింది. ఈ పర్యటనలో పాక్ ఘోరంగా విఫలమైంది. టీ20 సిరీస్?లో 5 మ్యాచ్?లకుగానూ ఒకదాంట్లోనే నెగ్గింది. ఇక వన్డే సిరీస్?లో మరీ ఘోరంగా మూడింట్లో ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది.

# గాయంతో ఐపీఎల్ నుండి వైదొలిగిన గ్లెన్ ఫిలిప్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా వ్యక్తిగత కారణాల వల్ల జట్టును విడిచి స్వదేశానికి వెళ్లగా, తాజాగా న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ గాయంతో మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. గుజరాత్ టైటాన్స్ ఫ్రాంఛైజీ శనివారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫిలిప్స్ గజ్జ గాయంతో బాధపడటాన్ని గుర్తు చేస్తూ, అతను స్వదేశానికి తిరిగి వెళ్లినట్లు తెలిపింది.ఈ సీజన్‌లో గ్లెన్ ఫిలిప్స్ గుజరాత్ టైటాన్స్ తరఫున ప్లేయింగ్ XIలో భాగంగా లేను అయినప్పటికీ, SRHతో జరిగిన మ్యాచ్‌లో ప్రత్యామ్నాయ ఫీల్డర్‌గా మైదానంలో ఉన్నాడు. పవర్‌ప్లే చివరి ఓవర్‌లో, పాయింట్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ఫిలిప్స్, ఇషాన్ కిషన్ బలంగా కొట్టిన బంతిని ఛేజ్ చేసి తిరిగి విసిరే ప్రయత్నంలో గాయపడ్డాడు. ఈ క్రమంలో అతను భయంకర నొప్పితో నేలపై కుప్పకూలిపోయాడు. వెంటనే టీమ్ మెడికల్ సిబ్బంది స్పందించి, ఇతరులతో కలిసి ఫిలిప్స్‌ను మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు.దీంతో గుజరాత్ టైటాన్స్ శిబిరం నుండి ఇంటికి వెళ్లిన రెండవ విదేశీ ఆటగాడిగా గ్లెన్ ఫిలిప్స్ నిలిచాడు. అంతకుముందు కగిసో రబాడా వ్యక్తిగత కారణాలతో జట్టును వీడి స్వదేశానికి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. వరుసగా విదేశీ ఆటగాళ్లను కోల్పోవడం గుజరాత్ టైటాన్స్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఇప్పటికే ఈ సీజన్‌లో ఆకాంక్షలకు తగ్గ ప్రదర్శన చూపలేకపోతున్న టైటాన్స్‌కు, గ్లెన్ ఫిలిప్స్ వంటి ఆల్‌రౌండర్ అందుబాటులో లేకపోవడం మరింత అసౌకర్యాన్ని కలిగించే అవకాశం ఉంది. ఇది జట్టు కాంబినేషన్లపై ప్రభావం చూపే ప్రమాదమూ ఉంది.

# సీఎస్‌కేలో సరైన ప్లేయర్లే ఉన్నారు

- **డిఫరెంట్‌గా ఆడమని చెప్పను**
- **చెన్నై బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీ**



ఐపీఎల్ చరిత్రలో రెండే జట్లు ఐదేసి టైటిళ్లు గెలిచాయి. అందులో చెన్నై సూపర్ కింగ్స్ ఒకటి. అయితే ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో సీఎస్?కే ప్రదర్శన అంత బాగోలేదు. మొదటి మ్యాచ్ మినహా ఆ తర్వాత ఒక్కదాంట్లోను గెలుపొందలేదు. సీఎస్‌కే వరుసగా ఐదోసారి ఓడిపోయినప్పటికీ, బ్యాటింగ్ కోచ్ మైఖేల్ హస్సీ జట్టుకు మద్దతుగా నిలిచాడు. ఛాంపియన్లుగా నిలిచిన జట్టులో 'సరైన ఆటగాళ్లు' ఉన్నారన్నాడు. ఇప్పటికీ వాళ్లు ఓటమిని ఒప్పుకోలేదని చెప్పాడు."మన దగ్గర సరైన ఆటగాళ్లు ఉన్నారని నేను ఇప్పటికీ అనుకుంటున్నాను. కొంత ఆత్మవిశ్వాసం, స్థిరత్వం కనుగొనడంలో ప్లేయర్లకు మేము సహాయం చేయాలి. అలా బ్యాటింగ్?, బౌలింగ్ విభాగాల్లో మేము ఎదగగలమని ఆశిస్తున్నాను. ఆటతీరు గురించి చాలా చర్చ జరుగుతోంది. ప్లేయర్లు సహజమైన ఆట ఆడుతున్నారు. వారిని పూర్తిగా భిన్నమైన రీతిలో ఆడమని మేము ఆడగాలనుకోవడం లేదు. ప్లేయర్లు తమదైన రీతిలో బాగా ఆడటం వల్లే ఐపీఎల్‌లోకి వచ్చారు. నేను కచ్చితంగా వారు వేరే విధంగా ఆడేలా ప్రయత్నించే వ్యక్తిని కాదు. వారు ఆడే విధానం అలాగే ఉంది కాబట్టి, వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నారు" అని హస్సీ మ్యాచ్ తర్వాత మీడియాతో అన్నారు. సీఎస్?కే యువ ఆటగాళ్లను ప్రోత్సహించడం లేదని, ఫామ్? కోల్పోయిన ఆటగాళ్లను కలిగిఉందనే మాటలను హస్సీ తోసిపుచ్చారు. అయితే సీఎస్?కే మిడిల్? ఆర్డర్?లో ప్లేయర్లు రాహుల్ త్రిపాఠి, శివం దుబే, విజయ్ శంకర్, దీపక్ హుడా ఈ సీజన్‌లో సమష్టిగా విఫలమయ్యారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily




# కర్మన్ ఘాట్ ఆలయంలో రామరామ పాట విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ఈ మూవీ నుంచి హనుమాన్ జయంతి సందర్భంగా ఫస్ట్ సింగిల్ రామ రామ అనే పాటను విడుదల చేసారు. అయితే ఈ పాట విడుదలకు ముందు దర్శకుడు వశిష్ట.. హైదరాబాద్ కర్మాన్‌ఘాట్‌లో ఉన్న ఆంజనేయస్వామిని దర్శించుకున్నాడు. శనివారం ఉదయం కర్మాన్‌ఘాట్ ఆలయంకు వెళ్లిన వశిష్టతో పాటు– చిత్రబృందానికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సినిమా పెద్ద హిట్టు అవ్వాలని కోరుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోను చిత్రబృందం తాజాగా పంచుకుంది.

# మహేశ్-రాజమౌళి చిత్రంపై భారీ అంచనాలు



## - 2027 మార్చి 25న విడుదల అంటూ వార్త చక్కర్లు

తెలుగు ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న చిత్రాలో సూపర్ స్టార్ మహేష్ బాబు – రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ హైప్ ఉంది. కాగా ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ముఖ్యపాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారట. ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీని నిర్మాత కె ఎల్ నారాయణ ఇంచుమించు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారట. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ నుండి, తాజాగా మొదటి భాగం విడుదలకి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతుంది. రిపోర్ట్ ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 25, 2027 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు– ఫిలిం సర్కిల్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు రెండో భాగాన్ని 2029 లో విడుదల చేయాలనుకుంటున్నారట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ ప్రజంట్ ఈ వార్త వైరల్ అవుతుంది. అంతే కాదు ప్రస్తుతానికి ఆ డేట్‌నే టార్గెట్‌గా పెట్టుకొని సినిమా పనులు కంప్లీట్ చేస్తున్నారట. ఇక దీనిపై మరింత క్లారిటీ రావడం విషయం పక్కన పెడితే.. ఈ న్యూస్ పై కొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇంకా సినిమా నుండి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు అప్పుడే విడుదల తేదీనా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఒకవేళ నిజంగానే డేట్ లాక్ చేసినా, జక్కన్న సినిమాలు ఎన్నిసార్లు రిలీజ్ డేట్‌లు మార్చుకుంటాయనేది మనకి తెలియంది కాదని వాపోతున్నారు.

# జాన్వీకి గిఫ్ట్‌గా లగ్జరీ కారు

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అందించింది బిర్లా వారసురాలు అనన్య బిర్లా. దాదాపు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమెకు కానుకగా పంపించారు. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు– మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది, దానిపై 'ప్రేమతో, నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు చేరుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనన్య విషయానికి వస్తే.. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పెద్ద కుమార్తె. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా ఆమె పనిచేస్తున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులోనే స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో తన మొదటి సంస్థను స్థాపించారు. ఇది భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రోఫైనాన్స్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. మరోవైపు అనన్య బిర్లా, జాన్వీ కపూర్‌లు చాలా కాలంగా స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ– ప్రోడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు– ప్రకటించారు. అయితే ఈ బ్రాండ్‌కు జాన్వీ కపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును జాన్వీకి బహుకరించారని టాక్. జాన్వీ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది దేవరతో హిట్టు– అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.






# 25న విడుదల కానున్న సారంగపాణి జాతకం

టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం, కోర్టు సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్, తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# నన్ను కాదని అనన్య పాండేను తీసుకుంటారా?

## - అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుష్రత్

బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు–కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా. అందుకే బాధపడటం తప్ప ఏమీ చేయలేకపోయాను' అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. 2023లో వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమా మంచి హిట్ టాక్ సంపాదించుకుంది.



# మోహన్ లాల్ సరసన శోభన

ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో మలయాళ స్టార్ మోహన్ లాల్ విజయం అందుకున్నాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్'. ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు.ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861